


# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 133, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 18- జూన్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మహిళా శక్తి పేరుతో కొత్త ప్రోగ్రామ్ పై సర్కార్ కసరత్తు




- మహిళా సంఘాలకు మీసేవ, ఆధార్ కేంద్రాలు
- డెయిరీ, పౌల్ట్రీ, క్యాంటీన్ల ఏర్పాటుకూ అవకాశం
- గైడ్ లైన్స్ ఖరారు చేస్తున్న అధికారులు

2


## రెండు రైళ్లు ఢీ.. గాల్లోకి లేచిన బోగీలు.. 15 మంది మృతి



పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మందికిపైగా

2లో

## టీటీడీ ఈవోగా శ్యామలరావు బాధ్యతల స్వీకరణ



అనంతరం పలు విభాగాల తనిఖీ

క్యూలైన్ల వద్ద పారిశుద్ధ్యంపై తీవ్ర ఆగ్రహం

భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామన్న ఈవో

# వచ్చే నెల 15 నుంచి రైతుల రుణమాఫీ

- ఈ సీజన్ 'రైతు భరోసా'కు రూ.10,500 కోట్లు..
- రైతుబీమా, పంటల బీమాకు మరో రూ.4 వేల కోట్లు..
- రెండు నెలల్లో రూ.50 వేల కోట్ల మేర నిధులు కావాలి
- 'రైతు కార్పొరేషన్' పెట్టి రుణం తీసుకోవాలనే ఆలోచన
- నేరుగా బహిరంగ మార్కెట్లో అప్పులు చేసే యోచన..
- ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టే దిశగా కూడా ప్రతిపాదన
- రైతు భరోసాకు కిసాన్ సమ్మాన్ నిబంధనల వర్తింపు!
- ఐదెకరాల పరిమితి, సాగు చేసే రైతులకే సాయంపైనా దృష్టి



హైదరాబాద్: రాష్ట్రంలో రైతుల రుణమాఫీని దశల వారీగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో చేసినట్టుగానే విడతల వారీగా పంటల రుణమాఫీ చేపట్టాలని.. వచ్చే నెల 15వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభించాలని భావిస్తున్నట్టు తెలిసింది. తొలుత రూ. 50 వేల వరకు ఉన్న రుణాలను, తర్వాత రూ. 75 వేల వరకు, అనంతరం రూ.లక్ష.. ఇలా రూ. 2లక్షల వరకు ఉన్న

2లో

## కాన్పు చేసిన ఆర్‌టీసీ సిబ్బందికి, ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస!



కరీంనగర్ బస్టాండ్‌లో గర్భిణీకి కాన్పు చేసిన ఆర్టీసీ మహిళా సిబ్బంది

పత్రికల్లో చీరలు అడ్డుగా కట్టి ప్రసవానికి సహాయం చేశారన్న వార్త చూసిన సీఎం

కానిస్టేబుల్ సురేశ్‌ను అభినందించిన రేవంత్ రెడ్డి

యూపీఎస్‌సీ రాయాల్సిన ఓ యువతిని సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన సురేశ్

యువతికి పరీక్షకు ఆలస్యం కావడంతో సురేశ్ పోలీస్ బైకుపై ఎగ్జామ్ సెంటర్ వద్ద దిగబెట్టిన వైనం

## త్వరలో తెలంగాణకు కొత్త పీసీసీ చీఫ్.. భారీ పోటీ!



- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలు
- కొత్త చీఫ్‌తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్స్, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ల మార్పుపై కాంగ్రెస్ పార్టీ దృష్టి
- ఈ నెల 27న తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి పదవీకాలం ముగింపు

2

## ఏపీలో నూతన మద్యం పాలసీ పాత బ్రాండ్లు సిద్ధం..!!



ఏపీలో కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు

గత ప్రభుత్వ హాయంలో వివాదాస్పదంగా మారిన లిక్కర్ పాలసీ రద్దు

2లో

# ఐదేళ్లలో నాశనం చేశారు

- పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన ఏపీ సీఎం చంద్రబాబు
- 22, 23వ నెంబరు గేట్ల నుంచి ప్రాజెక్టును పరిశీలన
- ఒక వ్యక్తి రాష్ట్రానికి శాపంలా ఎలా మారాడనేదానికి పోలవరం ఉదాహరణ
- 2019లో టీడీపీ గెలిచి ఉంటే 2020 చివరి నాటికి పోలవరం పూర్తయ్యేదని వెల్లడి
- కానీ ఇప్పటి పరిస్థితుల్లో మరో నాలుగేళ్లు పడుతుందని వివరణ
- రాజకీయాల్లో ఉండడానికే అర్హత లేని వ్యక్తి వల్ల ఇలా జరిగింది



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. నేడు సోమవారం కాగా, పోలవరం ప్రాజెక్టు వద్దకు వచ్చిన సీఎం చంద్రబాబుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు స్వాగతం పలికారు. ప్రత్యేక బస్సులో పోలవరం ప్రాజెక్టులోని అనేక ప్రాంతాలకు వెళ్లి, వివిధ విభాగాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ ను వీక్షించారు. చంద్రబాబు 22, 23వ నెంబరు గేట్ల నుంచి ప్రాజెక్టును పరిశీలించారు. పోలవరం పనుల గురించి అధికారులు చంద్రబాబుకు వివరించారు. ప్రాజెక్టు ఎడమ గట్టు వద్ద కుంగిపోయిన గైడ్ బండ్ ప్రాంతాన్ని, గ్యాప్-3 ప్రాంతం, ఎగువ కాఫర్ డ్యామ్ ప్రాంతాలను కూడా చంద్రబాబు పరిశీలించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, కొందరు ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు. చంద్రబాబు పోలవరం

2లో

## కువైట్ మృతుల కుటుంబాలకు చంద్రబాబు ప్రకటించిన రూ.5 లక్షలు సరిపోవు... అప్పట్లో జగన్ రూ.1 కోటి ఇచ్చారు



- ఇటీవల కువైట్ లో ఘోర అగ్నిప్రమాదం
- మృతుల్లో ముగ్గురు ఏపీ వాసులు
- రూ.5 లక్షల చొప్పున సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

2




అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలు కూటమికి భారీ మెజార్టీని ఇచ్చి దీవించారు. ఇటీవల చంద్రబాబు తోపాటు, 24 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత చంద్రబాబు తన మంత్రులకు శాఖలను కూడా కేటాయించారు. పవన్ కళ్యాణ్ కు కీలకమైన డిప్యూటీ సీఎంతో పాటు, మరో నాలుగు శాఖలను కూడా చంద్రబాబు కేటాయించారు. మరోవైపు ఇప్పటికే చంద్రబాబు రంగంలోకి దిగారు. గత ప్రభుత్వం పాలించిన ఐదేళ్లలో ఏపీ అన్నిరంగాలలో వెనక్కు వెళ్లి పోయిందని చంద్రబాబు అనేక సార్లు విమర్శించారు. జనసేనాని కూడా ఏపీ డెవలప్ మెంట్ కావాలంటే.. అందరు కలిసి ఒకరికి మరోకరు సహకరించుకోవాలని కోరారు. ఇక ఏపీలో కూటమి, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో ఏపీకి భారీగా నిధులు సమకూరుతాయని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. వైఎస్ జగన్ తాను సీఎంగా ఉన్నప్పుడు చేసిన అక్రమాలను, కొత్త ప్రభుత్వం ఒక్కొక్కటిగా బైటకు తీస్తుంది. అధికారాన్ని, హోదాలను అడ్డంపెట్టకుని

2లో

## గ్రూప్స్ అభ్యర్థులకు న్యాయం చేయాలి..



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ యువతను రెచ్చగొట్టింది

గ్రూప్స్ పోస్టులు పెంచాలని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదంటూ ఫైర్

గ్రూప్-1, 2 మెయిన్స్ పరీక్షకు 1:100 చొప్పున అనుమతి ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారని వ్యాఖ్య

గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారన్న హరీశ్‌రావు

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈదురుగాలుల విధ్వంసం



హైదరాబాద్: హైదరాబాద్‌లో సోమవారం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురవగా.. పెనుగాలులకు పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, ఖైరతాబాద్, పంజాగుట్ట, లక్డీకపూల్, అమీర్‌పేట, రాజేంద్రనగర్, అత్తాపూర్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ, లంగర్‌హౌస్, గండిపేట, శివరాంపల్లిలో భారీ వర్షం నమోదైంది. అలాగే పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బేగంపేట, సికింద్రాబాద్, గచ్చిబౌలి, మణికొండ, షేక్‌పేట, కొండాపూర్, హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. పలుచోట్ల గాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఒక్కసారి వర్షం కురవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం కలిగింది.

# మహిళా శక్తి పేరుతో కొత్త ప్రోగ్రామ్ పై సర్కార్ కసరత్తు

హైదరాబాద్: మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'మహిళా శక్తి' పేరుతో మరో కొత్త ప్రోగ్రామ్ కు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64 లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు మరిన్ని బాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలని నిర్ణయించింది. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ సౌకర్యం ఉన్నా గత ప్రభుత్వంలో పట్టించుకోకపోవడంతో వడ్డీలేని రుణాలు అనుకున్నంత స్థాయిలో ఇవ్వలేదు. బ్రాండింగ్, ప్యాకేజింగ్ వంటి అంశాల్లో అవకాశాలు ఉన్నా ప్రోత్సాహం లేకపోవడంతో మార్కెట్ లో పోటీని తట్టుకొని నిలబడలేకపోయాయి. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలకు చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్రంలో దాదాపు 1,050 మీసేవ కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉందని ప్రభుత్వానికి అధికారులు రిపోర్ట్ ఇచ్చారు. వీటిని మహిళా సంఘాలకు ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించినట్టు సమాచారం. స్వయం సహాయక సంఘాలలోని మహిళల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వ్యాపారాలు స్థాపించి టార్గెట్లు చేరుకోవడం, ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించే ప్రధాన ఉద్దేశంతో మహిళా శక్తి ప్రోగ్రామ్?ను తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను వచ్చే ఐదేండ్లలో 63 లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ఈ ఏడాది మార్చిలో మహిళా సంఘాలతో జరిగిన పబ్లిక్ మీటింగ్ లో సీఎం స్పష్టం చేశారు. మహిళలు చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టేలా ఎంకరేజ్ చేసి ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయటమే మహిళ శక్తి ప్రధాన ఉద్దేశాలుగా ఉన్నాయి. ఈ ప్రోగ్రామ్ కు తగిన గైడ్ లైన్స్ ను స్త్రీనిధి, సెర్ప్ అధికారులు రెడీ చేస్తున్నారు. త్వరలో మంత్రి సీతక్కకు, సీఎంకు గైడ్ లైన్స్ ను అందజేయనున్నారు. మహిళా శక్తి ప్రోగ్రామ్?లో ప్రధానంగా ప్రొడక్షన్, ట్రేడింగ్, సర్వీసెస్ అనే మూడు రంగాల్లో సంఘాలను ప్రోత్సహించాలని సర్కారు భావిస్తోంది. ప్రొడక్షన్ లో భాగంగా పౌల్ట్రీ, పాడి పశువులు, డెయిరీ యూనిట్లు, ఫిషరీస్, చేనేత వస్త్రాల తయారీ, హస్తకళలు, యూనిఫాంలు కుట్టడం వంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహించనుంది. ఇటీవల సర్కారు విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించింది. వచ్చే ఏడాది నుంచి మరిన్ని బాధ్యతలు అప్పగించనుంది. ట్రేడింగ్ లో మినీ సోలార్ యూనిట్లు, మినీ సూపర్ మార్కెట్లు, జెనరిక్ మెడికల్ షాపులు, విత్తనాలు ఎరువుల షాపుల వంటివి కూడా ఏర్పాటు చేయించనున్నారు.

మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో వచ్చే ఐదేండ్లలో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా రూ. లక్ష కోట్ల రుణాలను అందించాలని ప్రభుత్వం టార్గెట్ గా నిర్ణయించింది. చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టేందుకు ఇందులో రూ.25 వేల కోట్లు ఖర్చుచేసేలా ప్లాన్ చేస్తోంది. ఇందులో ఏటా 5 వేల గ్రామ సంఘాలకు రూ. కోటి చొప్పున రూ.5 వేల కోట్ల లోన్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలు అందజేయనున్నారు. అలాగే మహిళా సంఘాలు తయారు చేస్తున్న వస్తువులకు అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బిగ్ బాస్కెట్ లాంటి ఈ- కామర్స్ సైట్లలో అందుబాటులో ఉంచడం, ట్రేడ్ ఎగ్జిబిషన్లలో పాల్గొనేలా ప్రొత్సహించడం వంటి నిర్ణయాలు అమలు చేయనున్నారు.

# త్వరలో తెలంగాణకు కొత్త పీసీసీ చీఫ్.. భారీ పోటీ!

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలు అవుతోంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సైతం 8 సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ మెరుగైన ప్రదర్శన ఇచ్చిది. అయితే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త చీఫ్‌ను నియమించాల్సిన సమయం వచ్చింది. కొత్త చీఫ్‌తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్స్, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ల మార్పుపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. ఈ నెలాఖరులోగా కొత్త చీఫ్‌పై ఏఐసీసీ ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 27న తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త చీఫ్ ఎంపికపై కాంగెస్ పార్టీ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. పీసీసీ చీఫ్‌తో పాటు, వర్కింగ్ ప్రెసిండెంట్స్‌కు సీనియర్, కీలక నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. పీసీసీ చీఫ్ పోటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, మహేష్‌కుమార్ గౌడ్, మధుయాష్కిలు ఉన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పీసీసీ చీఫ్ ఆశావహుల్లో ఉన్నారు. మరోవైపు.. పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ పదవులను కోసం సైతం పలువురి మధ్య పోటీ నెలకొంది. వాటిని కాంగ్రెస్ నేతలు రవళి రెడ్డి, కమల్ ఆశిస్తున్నట్లు సమాచారం.

# కువైట్ మృతుల కుటుంబాలకు చంద్రబాబు ప్రకటించిన రూ.5 లక్షలు సరిపోవు... అప్పట్లో జగన్ రూ.1 కోటి ఇచ్చారు

అమరావతి: ఇటీవల కువైట్ లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 45 మంది భారతీయులు చనిపోగా, అందులో ముగ్గురు ఏపీ వాసులు ఉన్నారు. మృతుల కుటుంబాలకు ఏపీ నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.5 లక్షల చొప్పున సాయం ప్రకటించారు. దీనిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. కువైట్ అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు చంద్రబాబు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షలు ఏ మూలకు సరిపోవని, అంత తక్కువ మొత్తంలో సాయం ప్రకటించడం వారిని అవమానించడమేనని విమర్శించారు. నాడు విశాఖపట్నంలో ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమలో గ్యాస్ లీక్ ఘటన మృతుల కుటుంబాలకు జగన్ రూ.1 కోటి చొప్పున పరిహారం అందించారని విజయసాయిరెడ్డి వెల్లడించారు.

# ఏపీలో నూతన మద్యం పాలసీ పాత బ్రాండ్లు సిద్ధం..!!

అమరావతి: ఏపీలో కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ హాయంలో వివాదాస్పదంగా మారిన లిక్కర్ పాలసీని రద్దు చేయాలని తాజా ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త పాలసీ అమలుతో పాటుగా పాత బ్రాండ్లను అందుబాటులోకి తెస్తోంది. గత ఐదేళ్లలో మద్యం అమ్మకాలు, కొనుగోళ్లపై శ్వేతపత్రాలు విడుదల చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. మంత్రివర్గ సమావేశంలో మద్యం పాలసీకి సంబంధించి ఆమోద ముద్ర వేయనున్నారు.

కొత్త మద్యం పాలసీ

ఏపీలో కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. జూలైన 1 నుంచి కొత్త పాలసీ అమలు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత ఐదేళ్లుగా మద్యం అమ్మకాలు, బ్రాండ్లు, కొనుగోళ్లపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలంటూ ఎక్సైజ్ శాఖను ఏపీ సర్కార్ ఆదేశించింది. వైసీపీ హయాంలో అనుసరించిన మద్యం విధానంలో భారీగా అవినీతి జరిగిందని, వేల కోట్ల స్కామ్ జరిగిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. నాసిరకం మద్యం మాత్రమే విక్రయించి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని, ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారంటూ ఆరోపించిన చంద్రబాబు నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు అందిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. ఇక, ఇప్పుడు ఈ దిశగా అడుగులు పడుతున్నాయి.

పాత బ్రాండ్ల అమ్మకాలు

వైసీపీ హయాంలో ఉద్దేశపూర్వకంగా బ్రాండెడ్ మద్యం లేకుండా చేయడమే కాకుండా అస్మదీయుల డిస్టలరీలలో తయారైన మద్యం విక్రయానికే ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చారని అనుమానిస్తున్నారు. ఏపీ బెవరేజస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి ఇంట్లో చేసిన సోదాల్లోనూ కొన్ని కీలక ఆధారాలు లభించినట్లుగా తెలుస్తోంది. గత ఐదేళ్లలో ఏపీలో లక్ష 24వేల 312 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిగినట్లు ఒక అంచనా. అందులో గత ఆర్థిక సంవత్సరంలోనే 30వేల 78కోట్ల సేల్స్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నెలకు 2వేల 506 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లుగా ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. టీడీపీ హయాంలో 2014 నుంచి 2019 మధ్య 75వేల 284 కోట్ల లిక్కర్ విక్రయాలు జరిగినట్లుగా ఎక్సైజ్ శాఖ డేటా ద్వారా తెలుస్తోంది.

ధరల పై కసరత్తు

ప్రస్తుతం ఏపీలో సర్కార్ ఆధ్వర్యంలో 2వేల 934 లిక్కర్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రయివేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయానికి పెరగడమే కాకుండా మద్యం రేట్లు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వానికి ముందు అందుబాటులో ఉన్న విధంగానే అన్నిరకాల మద్యం బ్రాండ్లు మందుబాబులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుత డిస్టలరీలను రద్దు చేస్తూ...తిరిగి కొత్త మద్యం దుకాణాలకు డిపాజిట్ ధరలను నిర్ణయించనున్నారు. ఇక, పాత మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావటంతో మందుబాబులకు ఖుషీ అవుతున్నారు.

# రెండు రైళ్లు ఢీ.. గాల్లోకి లేచిన బోగీలు.. 15 మంది మృతి

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఇప్పటి వరకూ 15 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తేనే తెలుస్తోంది ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.

పలు రైళ్లు దారి మళ్లింపు..

రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. ఘటన సమాచారం అందుకున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (%మీుఎఞ్ఝు దీుఅవతీయవవ%) వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్‌ఎఫ్‌ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

# వచ్చే నెల 15 నుంచి రైతుల రుణమాఫీ

మొదటి పేజి తరువాయి

రుణాలు మాఫీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీనాటికి రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. రైతుల్లో 70% మందికి రూ.లక్ష లోపే రుణాలు ఉన్నట్లు అంచనా. వీరికి తొలిదశలో మాఫీ చేసి.. తర్వాత మిగతా వారికి అమలు చేయాలనే ప్రతిపాదనపైనా చర్చ జరుగుతోంది. నిధుల సేకరణపై స్పష్టత వచ్చాక అర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలవుతుందని అధికారవర్గాలు చెప్తున్నాయి. రుణమాఫీకి భారీగా నిధులు అవసరం కావడంతో సేకరణ కోసం ప్రభుత్వం అన్నిరకాల మార్గాలను అన్వేషిస్తోందని అంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే రెండు నెలల్లో రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయాల్సి ఉంది. ఈ రెండింటికీ నిధులు సమీకరించడం సవాల్‌గా మారిందని అధికార వర్గాలు చెప్తున్నాయి. రుణమాఫీ కోసం వడ్డీతో కలిపి సుమారు రూ.35 వేల కోట్లు అవసరమని అంచనా. రైతు భరోసా కింద ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ఎకరాకు రూ.7,500 చొప్పున ఇచ్చేందుకు రూ.10,500 కోట్ల మేరకు కావాలి. రైతు బీమా పథకం ప్రీమియం చెల్లించేందుకు రూ.1,500 కోట్లు కావాలి. పంటల బీమా పథకం కింద ప్రభుత్వమే రైతుల తరఫున ప్రీమియం చెల్లించాలంటే దాదాపు రూ.2,500 కోట్ల మేరకు ఖర్చు అవుతుందని అంచనా. ఇలా ఈ నాలుగింటికి కలిపి రూ.50 వేల కోట్ల వరకు అవసరం. రైతుభరోసా కింద ఈ నెల నుంచే పెట్టుబడి సాయం ఇవ్వాలి. రైతు బీమా, పంటల బీమాకు కూడా ఇప్పుడే చెల్లించాల్సి ఉంటుంది. రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15వ తేదీలోగా చెల్లించాలి. అంటే ఈ రెండు నెలల్లోనే నిధులన్నీ సమకూర్చుకోవాలి. భారీగా నిధుల అవసరం ఉండటంతో.. ఈ నాలుగు పథకాల భారాన్ని ఎలా తగ్గించుకోవాలన్న దానిపై ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసినట్టు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో రుణమాఫీ అమలు తీరును పరిశీలించింది. వ్యవసాయ, ఆర్థికశాఖల అధికారులు మహారాష్ట్రకు వెళ్లి అక్కడ రుణమాఫీ అమలుతీరును అధ్యయనం చేసి వచ్చారు. రాజస్థాన్‌లో రుణమాఫీ అమలుతీరును కూడా అడిగి తెలుసుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో అనుసరించిన విధి విధానాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తున్నారు. అర్హులైన రైతులకు లబ్ధిచేకూరేలా విధివిధానాలు ఎలా ఉండాలనే కసరత్తు కొనసాగుతోంది. నిజానికి రైతులందరికీ



రుణమాఫీ, రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీయిచ్చింది. కానీ ఆయా పథకాలకు అర్హులను గుర్తించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం కింద దేశవ్యాప్తంగా అర్హులైన రైతులకు ఏటా రూ.6 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ పథకం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జెడ్పీ ఛైర్మన్లు, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండి ఆదాయ పన్ను చెల్లించేవారిని మినహాయించింది. ఇప్పుడు 'రైతు భరోసాకు, రుణమాఫీ అమలుకు అటువంటి ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలా? అలా చేస్తే అసలైన రైతులకు మేలు జరుగుతుందా? ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలంటే ఎలాంటి విధి విధానాలుండాలి?" అన్నదిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని సీఎంవో వర్గాలు చెప్తున్నాయి. అంటే పథకాల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పీఎం కిసాన్‌లో మినహాయింపు ఉన్న వర్గాలతోపాటు ఐదెకరాల పరిమితి పెట్టడం, సాగుచేసే రైతులకే భరోసా సాయం ఇవ్వడం వంటివి అమలు చేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని భావిస్తున్నట్టు చెప్తున్నారు. రుణమాఫీకి కూడా ఇలాంటి నిబంధనలు పెడితే ఎలా ఉంటుందనే కోణంలోనూ ఆలోచన సాగుతున్నట్టు సమాచారం. ఈ నాలుగు పథకాల కోసం ఒకేసారి రూ.50 వేల కోట్ల మేరకు నిధులు సమీకరించడం అంత సులువైన వ్యవహారం కాదని.. ఒకవేళ ఆంక్షలు విధించి, కోతలు పెట్టినా కూడా అంత పెద్ద మొత్తంలో సొమ్ము సేకరణ కష్టమేనని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం భారం తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తూనే, నిధుల సమీకరణకు ఏర్పాట్లు మొదలుపెట్టింది. కొత్తగా 'రైతు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్' ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చి.. ఒకేసారి రూ.35 వేల కోట్ల వరకు రుణం తీసుకునే అవకాశం ఉందా అన్న ఆలోచన జరుగుతోంది. అయితే ఏదైనా కార్పొరేషన్‌కు భారీగా రుణం ఇవ్వాలంటే.. దానిని అదే సంస్థ తిరిగి చెల్లించగలదంటూ ఆదాయ మార్గాలను చూపాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. ఏదైనా సంస్థ లేదా పథకం పేరుతో బ్యాంకులు ఇచ్చే రుణం సొమ్మును ఆ పనికి మాత్రమే వినియోగించాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తు ఇవ్వడం చెల్లకుండా చూడాలని ఇటీవల రిజర్వుబ్యాంకు వర్కింగ్ గ్రూప్ సిఫార్సు చేసిందని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రుణ సేకరణకు ఉన్న ఇతర అవకాశాలేమిటన్న దానిపై ప్రభుత్వం ఉన్నతస్థాయిలో చర్చలు జరుపుతోంది. వృథాగా ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో కుదువపెట్టి రుణాలు తీసుకోవాలన్న ప్రతిపాదన కూడా తెరపైకి వచ్చినట్టు తెలిసింది. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 700 ఎకరాలకుపైగా భూములను ప్రభుత్వం గుర్తించింది. అందులో కొన్ని భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా రూ.20 వేల కోట్ల వరకు సమకూర్చుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే రిజర్వుబ్యాంకు గవర్నర్‌తో ఉన్నతాధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిసింది.

# ఐదేళ్లలో నాశనం చేశారు




చంద్రబాబు పోలవరం పర్యటనలో భాగంగా... దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని కూడా పరిశీలించారు. డయాఫ్రం వాల్ నిర్మాణ పనుల ఫొటోలను తిలకించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, పోలవరం ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్ష ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడనున్నారు.

ఒక వ్యక్తి రాష్ట్రానికి శాపంలా ఎలా మారాడనేదానికి పోలవరం ఉదాహరణ

2019లో తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి 72 శాతం పనులు పూర్తయితే, ఈ ఐదేళ్లలో నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం తాజా పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు... అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. "పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఒక వరం అని భావించి ఆ రోజు శ్రద్ధ పెట్టాం. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి నదులను అనుసంధానం చేయగలిగితే కరవు అనే మాట లేకుండా పోతుందని ఆలోచించి నాడు ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాం. 2014 ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ గెలిచింది, ఢిల్లీలో ఎన్డీయే గెలిచింది. నాకున్న అనుభవంతో, ముందుచూపుతో పోలవరంపై ముందడుగు వేశాం. ఆ సమయంలో పోలవరం ముంపుకు గురయ్యే ఏడు మండలాలు తెలంగాణలో ఉన్నాయి. ఆ ఏడు మండలాలు మనకి ఇవ్వకపోతే పోలవరం ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. 2014లో జూన్ 2న రెండు రాష్ట్రాలు విడిపోయి నోటిపై అవుతాయి... ఒక్కసారి నోటిపై అయ్యాక, తెలంగాణ ఒప్పుకుంటేనే ఆ ఏడు గ్రామాలు ఏపీలో కలుస్తాయి. అందుకే, రెండు రాష్ట్రాలు నోటిపై కాకముందే, పట్టుబట్టి మరీ కేంద్రం ద్వారా ఆ ఏడు మండలాలు ఏపీలో కలిసేలా చేశాను. నాడు రాష్ట్రపతికి నచ్చచెప్పి ఆర్డినెన్స్ తీసుకువచ్చాం. దేశ చరిత్రలో ఇలా జరగడం ఇదే ప్రథమం. ఆ ఆర్డినెన్స్ ద్వారానే ఏడు మండలాలు ఏపీలో కలిశాయి. ఆ ఏడు మండలాలు ఏపీలో కలిశాయి కాబట్టే, పోలవరం ప్రాజెక్టును కట్టగలిగాం. పోలవరం ప్రాజెక్టు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. 2005లో ఈ ప్రాజెక్టును వైఎస్ ప్రారంభించగా, అప్పుడే అవకతవకలు వచ్చాయి. కాంట్రాక్టులను రద్దు చేయడంతో ప్రాజెక్టు అటకెక్కింది. దాంతో వాళ్లు కోర్టుకెక్కారు. ఇటు భూసేకరణ సందర్భంగా కొందరు కోర్టుకెళ్లారు. రైట్ మెయిన్ కెనాల్, లెఫ్ట్ మెయిన్ కెనాల్ తవ్వకాల అంశంపైనా కొందరు కోర్టుకెళ్లారు. ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో టెండర్లు పిలిచారు. చివరికి 2014లో రాష్ట్ర విభజన జరిగాక దీన్ని జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో పెట్టారు. 1940 ప్రాంతంలోనే బ్రిటీష్ వాళ్లు ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారు. అప్పటి నుంచి ఇది ముందుకీ, వెనక్కీ ఊగిసలాడుతోంది. అప్పట్లో 300 నుంచి 700 టీఎంసీల సామర్థ్యంతో బాగా ఎత్తు పెంచి కట్టాలనుకున్నారు. కానీ, చివరికి 45.72 మీటర్ల ఎత్తుతో 194 టీఎంసీల సామర్థ్యంతో పోలవరం సాధ్యమైంది. వరద నీటితో కలుపుకుని 320 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకే కాదు, కరవు ప్రాంతమైన రాయలసీమకు కూడా నీటిని అందించే వెసులుబాటు ఉండేది. ఈ ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 15 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయొచ్చు. చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్ డిశ్చార్జి సామర్థ్యం కంటే ఇది ఎక్కువ. ఇప్పుడు నా బాధ అంతా ఏంటంటే... రాజకీయాల్లో ఉండడానికే అర్హత లేని ఒక వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చి, రాష్ట్రానికి ఒక శాపంలా మారాడు. అందుకు పోలవరం ఒక ఉదాహరణ. ఇది ఒక కేస్ స్టడీ వంటిది. ఇలాంటివి చాలా జరిగాయి. పోలవరం విషయంలో జరిగింది తప్పు కంటే పెద్దది. చిన్న తప్పు చేశాడనుకుంటాం... కానీ క్షమించరాని నేరం ఇది. నేను దాదాపు 30 సార్లు పోలవరం సందర్శించి ఉంటాను. ఇవాళ 31వ సారి వచ్చాను. నా మనసంతా ఈ ప్రాజెక్టు మీదనే ఉంటుంది. అందరికంటే ఎక్కువ బాధపడేది నేనే. నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం వస్తూనే రివర్స్ టెండరింగ్ అన్నారు. కంపెనీలను పంపించేశారు, స్టాఫ్ నంతా మార్చేశారు. ఎవరికీ తెలియని వ్యక్తులను పోలవరంలో పెట్టేశారు. గోదావరికి వరదలు వస్తే ఎంత తీవ్రంగా వస్తాయో అందరికీ తెలుసు. 2019, 2020లో వరదలు వచ్చాయి. డయాఫ్రం వాల్ తీవ్రంగా దెబ్బతింది. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రం వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. ఇక, రూ.550 కోట్లతో పైనా, రూ.250 కోట్లతో కింద కాఫర్ డ్యామ్‌లు నిర్మించారు. వీళ్లు చేసిన నిర్వాకం ఏంటంటే... చివరి గ్యాప్ ను పూడ్చలేదు. ఆ సమయంలో పనుల నిర్వహణ ఏజెన్సీ లేదు, ఇంజినీరింగ్ సిబ్బంది లేరు. దాంతో వరద కారణంగా ఆ ఇసుక అంతా కొట్టుకుపోయింది. 250 మీటర్లు ఉండే గ్యాప్-1 బండ్ లో 150 మీటర్లు కొట్టుకునిపోయింది. ఇప్పుడు అక్కడ ఇసుక కొట్టుకుపోయింది కాబట్టి బయటి నుంచి ఇసుక తీసుకువచ్చి నింపుతున్నారు. వ్యయం ఎంతవుతుందనేది తెలియదు. ఒక రూ.2 వేల కోట్లు అవుతుందా, మరెంత అవుతుంది? అనేది తెలియదు. ఇవాళ ఇవన్నీ పరిశీలించిన తర్వాత, ప్రాజెక్టు పూర్తయ్యేందుకు ఎన్నేళ్లు పడుతుందని అడిగాను. ఆ రోజు గనుక ప్రాజెక్టు పనులు కొనసాగి ఉంటే 2020 చివరి నాటికి ప్రాజెక్టు పూర్తయి ఉండేదని అధికారులు చెప్పారు. ఇప్పుడు ఐదేళ్లు గడిచిపోయాయి. ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందంటే... కనీసం నాలుగు సీజన్లు కావాలని అంటున్నారు. నాలుగు సీజన్లు అంటే నాలుగేళ్లు. అది కూడా అన్నీ సవ్యంగా జరిగితేనే. ఒక వ్యక్తి రాష్ట్రానికే శాపంలా ఎలా మారతాడనేదానికి ఇదే ఉదాహరణ" అని చంద్రబాబు వివరించారు.

# టీటీడీ ఈవోగా శ్యామలరావు బాధ్యతల స్వీకరణ



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) కార్యనిర్వహణ అధికారి (ఈవో)గా జె.శ్యామలరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. టీటీడీ ఈవో (ఎఫ్ఏసీ) ఎ.వి.ధర్మారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించిన ఆయన అనంతరం సతీమణితో కలిసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆయనకు స్వామి విశిష్టతను తెలిపారు. దర్శనం అనంతరం ఈవోని వేద పండితులు ఆశీర్వదించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. దీనికిముందు సంప్రదాయాన్ని అనుసరించి ఈవో తొలిగా వరాహస్వామిని దర్శించుకుని క్యూ కాంప్లెక్స్ మీదుగా ఆలయంలోకి ప్రవేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, సీవీఎస్వో నరసింహకిషోర్, అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

హైందవుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల అని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ.. దేశవిదేశాల నుంచి శ్రీవారి దర్శనార్థం భారీస్థాయిలో భక్తులు తిరుమలకు వస్తుంటారన్నారు. ఈవోగా పనిచేసే భాగ్యం దక్కడం తన అదృష్టమని, స్వామి ఆశీస్సులతో ఈ మహాద్భాగ్యం దక్కిందని చెప్పారు. ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టీటీడీలో మంచి పరిపాలన సాగేలా చర్యలు చేపడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా రిచెస్ట్ టెంపుల్ తిరుమల అని గుర్తుచేశారు. బాధ్యతగా విధులు నిర్వర్తిస్తానని చెప్పారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు సంతోషంగా తిరుగుప్రయాణం అవ్వాలనే ప్రయత్నం చేస్తానన్నారు. ఆగమశాస్త్రం అనుసారం శ్రీవారి కైంకర్యాలు సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. శ్రీవారి ఆలయ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేకదృష్టి ఉందన్నారు. టీటీడీ నిధులు దుబారా కాకుండా సక్రమంగా వినియోగిస్తామని చెప్పారు. గతంలో అవకతవకలు జరిగి ఉంటే విచారణ చేపడతామన్నారు. అలాంటి చర్యలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బందికి, ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస!

హైదరాబాద్: కరీంనగర్ బస్టాండ్‌లో గర్భిణీకి కాన్పు చేసిన ఆర్టీసీ మహిళా సిబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. చీరలు అడ్డుగా కట్టి ప్రసవానికి సహాయం చేశారన్న వార్తలు చూసిన సీఎం.. సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. విధి నిర్వహణలోనూ ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్త చూసి ముఖ్యమంత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. కాగా, ఊరికి వెళ్దామని కరీంనగర్ బస్టాండ్‌కు వచ్చిన గర్భిణీకి ఉన్నట్టుండి పురిటి నొప్పులు మొదలయ్యాయి. అది గమనించిన ఆర్టీసీ మహిళా సిబ్బంది వెంటనే చీరలను అడ్డుపెట్టి ఆమెకు ప్రసవం చేశారు. 108 వాహనం వచ్చేలోపే సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డను ఆసుపత్రికి తరలించారు. దీంతో వీరిపై ప్రశంసల జల్లు కురుస్తోంది.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

రాజేంద్రనగర్‌లో నిన్న యూపీఎస్సీ ప్రిలిమ్స్ రాయాల్సిన ఓ



యువతని సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేశ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. "వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా సాటి మనిషికి సాయం చేయడం బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేశ్‌కు నా అభినందనలు. సురేశ్ సహకారంతో సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకున్న సోదరి యూపీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆల్ ది బెస్ట్" అంటూ సీఎం రేవంత్ పోస్ట్ చేశారు. కాగా, ఆదివారం యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు వెళ్తున్న ఓ యువతికి ఆలస్యం కావడంతో కానిస్టేబుల్ సురేశ్ ఎగ్జామ్ సెంటర్ వద్ద దిగబెట్టారు. మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలోని పరీక్ష కేంద్రంకు వెళ్లాల్సిన ఓ యువతి.. ఆర్టీసీ బస్సుల్లో మైలార్‌దేవుపల్లి పల్లెచెరువు బస్టాప్ వద్ద దిగారు. అక్కడి నుంచి పరీక్ష కేంద్రం చాలా దూరం. పైగా సమయం మించిపోతుండడంతో ఆమె కంగారు పడుతున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న సురేశ్ అది గమనించి, ఆమె వద్దకు వెళ్లి విషయం అడిగి తెలుకున్నారు. అనంతరం ఆమెను పోలీస్ బైకుపై పరీక్ష కేంద్ర వద్దకు తీసుకెళ్లి దిగబెట్టారు.

# మాజీ సీఎం జగన్ కు 30 మందితో ప్రైవేటు సెక్యూరిటీ ఫోర్స్..

హెూదాలను అడ్డంపెట్టకుని వైసీపీ నేతలు చేసిన ప్రతి మోసాలు, అక్రమాలను ప్రజల ముందు ఉంచుతామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కూటమి భారీ మెజార్టీతో గెలవడం, వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోవడంతో పలు ప్రాంతాలలో వైసీపీ నేతలకు టీడీపీ వాళ్లు దాడులకు పాల్పడిన ఘటనలు కూడా వార్తల్లో నిలిచాయి. మాజీ మంత్రులు, కోడాలినాని, పేర్నినాని, మరికొందరు బీజేపీ నేతలు.. ప్రెస్ మీట్ పెట్టి మరీ గవర్నకు వినతపత్రం ఇచ్చారు. తమకు సెక్యూరిటీ కల్పించాలని కూడా పోలీసులను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ నివాసముంటున్న తాడేపల్లి వద్ద ప్రభుత్వం బందోబస్తును తొలగించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ తనకు సెక్యూరిటీగా ప్రైవేటు వారిని నియమించుకున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రైవేటు సంస్థకు చెందిన 30 మంది భద్రత సిబ్బంది జగన్ ఇంటి వద్ద నిరంతరం పహరా కాస్తుంటారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. భద్రత సిబ్బంది బ్లాక్ డ్రెస్సులో, తాడేపల్లి జగన్ ఇంట్లోకి వెళ్లున్నారు. వీరంతా నిరంతరం జగన్ కు స్పెషల్ గా సెక్యూరిటీ ఇస్తారు. ఇదిలా ఉండగా.. జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తాడేపల్లిలోని ఆయన నివాసం ముందు నుంచి సామాన్య ప్రజలు వెళ్లకుండా పోలీసులు ఆ ప్రాంతంలో కఠినమైన ఆంక్షలు విధించారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యం లో.. దాదాపు 1.5 కిలో మీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేది. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని.. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ ఇంటి ముందున్న రోడ్డుపై ఆంక్షలు తొలగించింది. దీంతో ఆ రోడ్డు ఉండవల్లి నుంచి మంగళగిరి వెళ్లేందుకు అందుబాటులోకి వచ్చింది.

# గ్రూప్స్ అభ్యర్థులకు న్యాయం చేయాలి.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ యువతను రెచ్చగొట్టింది

హైదరాబాద్: గ్రూప్స్ అభ్యర్థులు వచ్చి పోస్టులు పెంచాలని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. సోమవారం మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. గ్రూప్స్ అభ్యర్థులు తాజాగా బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి ఈ విషయమై తమ వద్ద మొర పెట్టుకున్నారని ఆయన వెల్లడించారు. గ్రూప్-1, 2 మెయిన్స్ పరీక్షకు 1:100 చొప్పున అనుమతి ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 1:100 ఇవ్వాలని యువతను రెచ్చగొట్టిన కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు గ్రూప్స్ మెయిన్స్‌కు 1:100 ఇవ్వడం లేదని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్స్ పోస్టులు పెంచాలని అడిగిన వారు.. ఇప్పుడు ఇదే విషయమై విద్యార్థులు వెళ్లి అడిగితే ఎందుకు స్పందించడం లేదని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ అభ్యర్థులు తమ వద్దకు వచ్చి కోరినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జాబ్ క్యాలెండర్ గురించి పత్రికల్లో ప్రకటనలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఈ విషయంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అలాగే ఏడాదికి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కూడా మాటిచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు దుయ్యబట్టారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక



## త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.

### బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణ పరిధిలోని బొడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని, 3.0 మోడీ ప్రభుత్వంతో మరింత ప్రమాదం ఏర్పడబోతున్న పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కూనంనేని వెంట సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ నాయకులు, పెద్దలు నయిమ్ ఖురేషి, ఫారూఖ్ యజ్దాని, అమీర్, అన్వర్, సాదికుల్లా హుస్సేన్, ఖలీల్, ఖమర్, ఇబ్రహీం, అయూబ్, ఇక్బల్, అబ్దుల్ రబ్, గౌస్, షమీఉల్లా, బషీర్, ఆబిద్, యాసిన్, ఇస్మాయిల్, సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎండి. యూసుఫ్, జహీర్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

### నందిగామ పట్టణంలోని 10 వ వార్డు లో

## ట్రాన్స్ఫార్మర్ ను పునరుద్దరించాలి



నందిగామ (**గౌతమ్ న్యూస్ ):** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని 10 వ వార్డు లో గల ఎన్టీఆర్. రోడ్డు చివరన సుమారుగా 6 నెలల క్రితం నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా 11 వ వార్డ్ లో విద్యుత్తు లోడ్ హెచ్చుతగ్గులు వలన విద్యుత్ సరఫరాలో ఇబ్బందులను నివారించే దానికి ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి 6 నెలల అయినా కూడా దానికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకొని రాక పోవడంతో విద్యుత్ అధికారులపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి పునరుద్ధరించాలని విద్యుత్ హెచ్చుతగ్గులను నివారించాలని విద్యుత్ అధికారులను స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కీ.శే. పాపారావు కుటుంబానికి మేమున్నాం అంటున్న

### దామరవంచ పాఠశాల పూర్వ విద్యార్థులు, డిజిఏఏ కమిటీ నాయకులు



మహబూబాబాద్ జిల్లా గూడూరు(**గౌతమ్ న్యూస్ ):** ఆదివారం దామరవంచ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రియమిత్రుడు కీ.శే పాపారావు ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటిస్తూ, కుటుంబ సభ్యులను పలకరించటం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ పాపారావు సభ్యులు కుటుంబంతో మాట్లాడుతూ కాలం చేశారన్న వార్త వినగానే నిశ్చస్టులుగా ఉండిపోయాము. ఇలాంటి రోజంటూ ఒకటి ఉంటుందని ఎన్నడూ ఊహించలేదు. ఆ బాధను ఎవరికి చెప్పుకోవాలో మాకే తెలియలేదు. పాఠశాల విద్యార్థులతో పాపారావు ఎంత కలివిడిగా ఉండేవారు, అదేవిధంగా క్రమశిక్షణ కలిగిన ప్రభుత్వ ఉద్యోగిగా అందరి మనల్ని పొంది, మంచి మిత్రుడుగా ఉండేవాడు. మా బ్యాచ్ నందు దొరికిన ఆణిముత్యం అనుకున్నాం కానీ చివరికి ఇలా అయింది. ఇది విన్న కుటుంబ సభ్యులు ప్రయోజకుడు అయిన కుమారుడు ఇలా అర్ధాంతంగా వెళ్లిపోతే తల్లితండ్రుల ఆత్మ ఎంత ఘోషిస్తుందో, పాపారావు లేని లోటు మాకు, మా కుటుంబానికి తీరని అన్యాయం చేసి వెళ్లిపోయాడు. దామరవంచ పాఠశాల, డి.జి.ఏ.ఏ తరపున భరోసా ఇస్తూ, పాపారావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు తోడుగా ఉండాలని ప్రార్ధించారు. దామరవంచ పూర్వ విద్యార్థులు రమేష్ అన్న (మొదటి బ్యాచ్ ) రాజేష్, బాలకృష్ణ, మంగీలాల్, కిరణ్, వాసం ఆనంద్ న్యాయవాది, పాపారావు కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పడం జరిగింది.

## నందిగామ ఈద్గాలో ఘనంగా బక్రీద్ నమాజ్

### త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ




నందిగామ (**గౌతమ్ న్యూస్ ):** నందిగామ పట్టణంలోని ఈద్గాలో ఘనంగా బక్రీద్ నమాజు నిర్వహించారు త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ :- త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలుని ఈద్గాలో మత గురువు అన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాక్షించారు.నమాజ్ అనంతరం భక్తిశ్రద్ధలతో ఒకరిని ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కరచాలనంచేసుకున్నారు.

# కనుమరుగైన కుల వృత్తులు!!

## పల్లెల్లో కులవృత్తుల జాడలేదు!!

## "రజక" కుల వృత్తిపై ప్రత్యేక కథనం!!






నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** దేశానికి రైతే రాజు రైతుల ఎక్కువ శాతం నివసించేది గ్రామీణ ప్రాంతాలైన పల్లెటూర్లలో రైతులు వ్యవసాయదారులు దేశానికి అన్నం పెట్టి రైతులు ప్రకృతి పై ఆధారపడి జీవిస్తుంటారు, అదేవిధంగా రైతులపై ఆధారపడి పల్లె టూర్ లో అనేక కుల వృత్తుల వాళ్లు జీవిస్తూ రైతులు కుల వృత్తులు ఒకరిపై ఒకరు ఆధారపడి జీవిస్తున్నారు, ఇద్దరి బాంధవ్యం ఎంతగానో పెన వేసుకున్న రోజులు శాస్త్రీయ సాంకేతిక




పరిజ్ఞానం పెరగడం వల్ల పల్లెటూర్ లో కులవృత్తులు రైతుల మధ్య సంబంధాలు తెగిపోయాయి, భూమిని నమ్ముకుని రైతులు జీవిస్తే వర్షాభావం వల్ల దుర్భర స్థితి ఏర్పడింది, అదేవిధంగా పునరుత్తుల వాళ్లు కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లు తయారుచేసి విడదీయరాని బంధంగా ఉండే రోజులు ఇక మర్చిపోవాల్సిందే, పల్లెటూర్లలో కుల వృత్తుల జీవనం కూడా విచ్ఛిన్నమైపోయింది కాలం మారే కొద్దీ గత ఐదు దశాబ్దాల క్రితం ఉన్న చరిత్ర ఇప్పుడు గ్రామాలలో కాలానుగుణంగా మారిపోయింది, పల్లెల్లో ఒకనాడు చాకలి (రజక) కులస్తుల వాళ్లది ప్రధాన వృత్తి వారసత్వ హక్కు ప్రకారం రెండు మూడు గ్రామాలకు కలిపి ఒక చాకలి (రజకుల) కుటుంబం ఆ రోజుల్లో ఉండేది బట్టలు ఉతకడంలో వంతులవారీగా బట్టలు ఉతికే వారు చాకలి కుటుంబం లేనిది పల్లెల్లో సాంప్రదాయమైన పనులు ఏమీ జరగవు ముఖ్యమైన పని బట్టలు ఉతికి తీసుకురావడంలో చాకలి వాళ్ల వృత్తి ఒక గ్రామంలో ఎన్ని బట్టలు ఎన్ని ఇండ్ల దగ్గర ఉతకడానికి తీసుకుపోయినప్పటికీ తిరిగి సాయంత్రం ప్రతి ఒక్కరు ఇంటికి తీసుకుపోయిన బట్టలు పొరపాటు జరగకుండా బట్టలు గుర్తుపట్టి ఇవ్వడంలో చాకలి వృత్తి గొప్ప విశేషం బట్టలు ఉతికిన తర్వాత రాత్రికి ప్రతి ఇంటి దగ్గర కొంత భోజనం కూరలు తీసుకుపోయే రోజులు ఒకప్పుడు ఉన్నాయి, ఇప్పుడు కనపడటం లేదు, బట్టలను వాగులు, చెరువులు ,కుంటలు బావుల దగ్గర ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బట్టలు ఉతకడం చాకలి వృత్తుల వారికి పెట్టని పేరు, బట్టలు ఉతికే ముందు ముందుగా (ఉబ్బకు) వేసేవారు అంటే మూడు కుండలు త్రికోణకారంలో పెద్ద పొయ్యి మీద పెట్టి వాటి చుట్టూ మట్టితో దిమ్మె కట్టి అందులో సగం నీళ్లు పోసి సవుడు నీళ్లలో బట్టలు తడిపిన తర్వాత చుట్టలు చుట్టలుగా మూడు అడుగుల వరకు అమర్చడం ఆ తర్వాత బట్టలు ఉతకడంలో ఇప్పుడు ఉన్న సబ్బులు, పౌడర్లు, రకరకాల కెమికల్ మందులు వచ్చినా కూడా బట్టల్లో మురికి పోవడం లేదు, ఆ రోజుల్లో సౌడు నీళ్లలో చాకలి (రజక) వాళ్ళు ఉతికిన బట్టలు విలమిల తెలతెల మెరుస్తూ ఇంటికి వచ్చే రోజులు ఇప్పుడు కనిపించడం లేదు, ఆ రోజుల్లో బట్టలు ఉతికిన చాకలి వాళ్లకు సంవత్సరం ఒక్కసారి వరి కోతలు వరి పంట చేతికొచ్చినప్పుడు ఐదు కుండల వడ్లు ఫలితంగా ఇచ్చేవారు, ఇప్పటికీ గ్రామాలలో చాకలి(రజకులు) కులవృత్తి తప్పని పరిస్థితుల్లో కురువ నుంచి వస్తున్న ఆనవాటి ప్రకారం పెండ్లిల్లు పేరంటాలకు, తప్పకుండా చాకలి (రజకులు) వాళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు, ఏ చిన్న కార్యం జరిగిన పెండ్లీల రోజు దివిటీ పట్టడం, గండ దీపం మోయడం, పెళ్లిళ్ల బట్టలు ఉతకడం వంటి అనేక పనులు చాకలి కులవృత్తి వాలు చేపడుతూ వాళ్ళ వృత్తి ధర్మాన్ని ఇప్పటికీ కాపాడుకుంటున్నారు, ఆ రోజుల్లో ఇండ్లలో ఏ కార్యం జరిగినా ఆకు ఒక ఇచ్చి చాకలి వాళ్లను సాంప్రదాయంగా శుభకార్యాలకు బంధువులను ఆహ్వానం పంపించే కార్యక్రమం అప్పట్లో ఉన్నది, రాను రాను శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల పెళ్లి పత్రికలు ముద్రించడం, వాషింగ్ మిషన్లు తెచ్చుకోవడం, బట్టలు ఇస్త్రీ చేయడానికి ఇస్త్రీ పెట్టెలు, డిటర్జెంట్ పౌడర్లు, వివిధ రకాల సబ్బులు, కెమికల్ రసాయన పదార్థాలు వాడుతూ చాకలి కులవృత్తికి గండి కొడుతున్నారు, అంతేకాక ఇంట్లో ఆడపిల్ల పుష్పవతి అయిన వెంటనే ఆమెపై ఒంట్లో ఉన్న బట్టలు చాకలి వాళ్లకు చెందుతాయి అందుకే ఆనాడు పెట్టిన సామెత ప్రకారం సరదాకి సమర్తాతే చాకలి వచ్చి చీర పట్టుకెళ్ళిందని సామెత ఇప్పటికీ మరచిపోయి జ్ఞాపకాలలో ఒకటిగా ఉంది, అంటే సరదాకు కూడా అబద్ధం ఆడకూడదని సందేశం దాని అర్థం పెండ్లిలో రోజు తలంబ్రాల బియ్యం చాకలి వాళ్లకు చెందుతాయి కుల వృత్తులలో ఎక్కువ తక్కువ కులం మతం అనే భేదం లేదు, కానీ దిన దినానికి గ్రామీణ ప్రాంతాలలో కులవృత్తుల జీవన విధానం పూర్తిగా కనుమరుగైపోతుంది, చెప్పవచ్చు, చాకలి(రజకులు) కులవృత్తి లేనిది ఏ పని కూడా జరగదు ఇప్పటికి




కొన్నిచోట్ల చాకలి కులవృత్తుల ద్వారానే సాంప్రదాయ పద్ధతిలో పూర్వం నుంచి వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్నారు, కేవలం మార్కెట్లో రకరకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు సభ్యులు పౌడర్లు అడుగుపెట్టడంతో చాకలి కులవృత్తికి కొంత నష్టం వాటిలిందని చెప్పవచ్చు వాళ్ల వృత్తి వాళ్ళ పని వాళ్ళ శ్రమ అంతా ఇంతా కాదు వాళ్ళు చేస్తున్న వృత్తి పట్ల వాళ్లు ఎప్పుడూ కూడా తక్కువ చూపుతో చూడకుండా ఆచారాన్ని పాటిస్తూ తమ కులవృత్తిని కాపాడుకుంటామని చాకలి కుల వృత్తుల వారు అంటున్నారు, కానీ ప్రభుత్వం మాత్రం చాకలి కుల వృత్తుల వారికి ఉచితంగా కరెంటు సరఫరా చేస్తామని చెప్పినప్పటికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేస్తామని గొప్ప గొప్ప మాటలు చెప్పడం తప్ప ఎక్కడ కూడా అమలు చేయడం లేదని ప్రభుత్వ ప్రోత్సహం కరువైందని ఇప్పటికైనా చాకలి కుల వృత్తులను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా ఆదుకోవాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు,

## ప్రభుత్వం కసరత్తు!!

## భూ సమస్యలు తీరేది ఎప్పుడు!!

# మళ్లీ తెరపైకి ట్రిబ్యునల్ కోర్టులు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ తిర పైకి రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్టులు ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు తీసుకొస్తుంది, దేశానికి స్వాతంత్ర సిద్ధించి 78 సంవత్సరాలు కాలం గడుస్తున్నా రెవెన్యూ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న భూ





తగాదాలుకు సమస్యలు పరిష్కరించే ప్రభుత్వాలు ఇప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా చేయలేకపోతున్నాయని రైతులు విమర్శిస్తున్నారు, కేవలం మొక్కుబడిగా తూతూ మంత్రంగా రెవెన్యూ ట్రిబినల్ కోర్టుల పేరుతో నా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని




విమర్శలు వస్తున్నాయి, గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించి ఈ రాష్ట్రంలో భూ సమస్యలు లేకుండా ఒక సెంటు భూమి తేడా లేకుండా భూ సర్వే ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్టుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తానని మాయ మాటలు చెప్పి కాలయాపన చేసిన గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో రెవెన్యూ కోర్టులు గతంలో ఉన్న ఆర్డీవో రెవెన్యూ కోర్టును రద్దు చేస్తూ రాష్ట్రంలో ఆవిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పెండింగ్ లో ఉన్న భూ తగాదాలను రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్టుల ద్వారా పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖను సమూలంగా ఆర్ ఓ ఆర్ చట్టాన్ని రద్దు చేసిన కూడా ఫలితం లేకపోయింది, గతంలో రెవెన్యూ కోర్టులో ఉన్న పెండింగ్ కేసులన్నీ కూడా ట్రిబ్యునల్ కోర్టుకు బదిలీ చేసినప్పటికీ ఏ ఒక్క సమస్య కూడా రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్టులలోపరిష్కారం కాలేదు ఒక్క సంవత్సరం కూడా పనిచేయని రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్ట్ ను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో రద్దు చేసింది, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్టులో పెండింగ్లో ఉన్న భూ సమస్య లు పరిష్కారం కాలేదు రీబినల్ కోర్టు తీర్పులు రైతులను నట్టేట ముంచాయి రెవెన్యూ రికార్డులను సరిగ్గా పరిశీలించకుండా ఏకపక్షంగా భూముల సమస్యను రైతులు సివిల్ కోర్టులో పరిష్కరించుకోవాలని ట్రిబ్యునల్ కోర్టు జడ్జిమెంట్ కాపీలు రైతుల చేతుల్లో పెట్టి చేతులు దులుపుకున్నది, ఒకరి భూమి మరొకరు పేరు మీద అక్రమంగా రెవెన్యూ కార్యాలయంలో దొంగ పట్టాలు ఆర్ ఓ ఆర్ రికార్డును తారుమారు చేసి ఇష్టారాజ్యంగా భూ సమస్యలను సృష్టించారు, ఈ సమస్యలను పరిష్కరించడానికి ఏ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు శాశ్వత చర్యలు చేపట్టలేదు, గత ప్రభుత్వంలోనే ఎన్నో భూ తగాదాలు సమస్యలు పెండింగ్లో ఉన్నప్పటికీ ఇటీవల నూతనంగా ఏర్పాట కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తెరపైకి రెవెన్యూ ట్రిబ్యునల్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ శాఖ మంత్రి ధరణి పోర్టల్ కమిటీ సభ్యులు ప్రకటించినప్పటికీ రైతులు ఎవ్వరు కూడా నమ్మే పరిస్థితిలో లేరు, రెవెన్యూ కార్యాలయంలో విలువైన రికార్డులు ఇప్పటికి అందుబాటులో లేకపోవడం మరికొన్ని కార్యాలయాలలో రికార్డులను తారుమారు చేసి భూములను అన్యాయంగా ఇతరుల పేరు మీద నమోదు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి, భూ సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం ముందుకు వస్తున్నప్పటికీ ధరణి పోర్టల్ లోని లోపాలను ట్రిబ్యునల్ కోర్టులను మొక్కుబడిగా సమస్యను పరిష్కరించి ఆచరణలో అమలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, గతంలో ట్రిబినల్ కోర్టులో పరిష్కారం కానీ భూ తగాదాలను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ట్రిబ్యునల్ కోర్టులలో పరిష్కరించాలని రాష్ట్ర రైతాంగం డిమాండ్ చేస్తుంది, రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ భూ సర్వే చేస్తామని చెప్పిన ప్రభుత్వం గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాలయాపన చేసిందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా డిజిటల్ భూ సర్వే పేరుతోనా ధరణి లోని లోపాలను ట్రిబ్యునల్ కోర్టుల పేరుతోనా సమయం గడపకుండా వేగవంతంగా రైతు సమస్యలు పరిష్కరించాలని చేతులు మారిన భూములను రికార్డు ద్వారా పరిశీలించి తగు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు, వీటితోపాటు అసైన్డ్ భూముల సమస్యతో తెలంగాణ రైతాంగం సతమతమవుతుంది, అసైన్డ్ భూములు పేద ప్రజల చేతుల్లో ఉన్నప్పటికీ అమ్మడం కొనడం నిషేధిత జాబితాలో అసైన్డ్ భూముల వివరాలు పెట్టడం రైతులు బ్యాంకులో పంట రుణాలు తీసుకోవడానికి కూడా ఇబ్బందులకు గురవుతున్నారు, కావున ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర రైతాంగ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే విధంగా అడుగులు ముందు చేయాలని గత ప్రభుత్వం మాదిరిగా మాయమాటలతో కాలం వెళ్లదీయకుండా పప్పం గడపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించాలని ప్రజలు కోరుతున్నారు,



## నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ఘనంగా ఫాదర్స్ డే - వేడుకలు



నందిగామ (గౌతమ్ న్యూస్ ): నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజి.యం.హరీష్ ,ఆర్.ఐ.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి,ఈ - కిడ్స్ కో - ఆర్డినేటర్ హెప్సీ బ, కో - ఆర్డినేటర్ రోజ,శాంతి ,ఏఓ.మహేష్ , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థి నీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## మెట్పల్లిలో వరల్డ్ కరాటే దినోత్సవం



మెట్పల్లి (గౌతమ్ న్యూస్ ): మండల కేంద్రంలోని సమావేశ మందిరం వద్ద అవినాష్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థిని విద్యార్థులు సోమవారం వరల్డ్ కరాటే దినోత్సవాన్ని జగిత్యాల డిస్ట్రిక్ట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వరల్డ్ కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకొని కరాటే విద్యార్థులు కేక్ కట్ చేశారు కరాటేలో మాస్టర్ అవినాష్ విద్యార్థులకు పలు మెలుకువలను అందించారు కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్తిని విద్యార్థులకు బెల్టులు ప్రశంస పత్రాలు ఈ కార్యక్రమంలో అందజేయడం ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు...

## ఐసిడియస్. ప్రాజెక్టు చిల్లకల్లు ఆఫీస్ నందు ప్రాజెక్టు మీటింగ్ ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు లో నిర్వహించడం జరిగింది





నందిగామ (గౌతమ్ న్యూస్ ): ఈ మీటింగ్ కి ప్రాజెక్ట్ డైరెక్టర్ జి .ఉమా దేవి హాజరై " గ్రాడ్యుయేషన్ డే " నిర్వహించి పీపీ - 2 పిల్లల కి సర్టిఫికెట్స్ పంపిణీ ,యాప్స్ ద్వారా పనితనాన్ని మెరుగు పరుచుకోవడం మరియు బాల్య వివాహాలను నిరోధించడం, అక్రమ రవాణా మొదలైన విషయాలు లో అంగన్వాడీ కార్యకర్తలు యొక్క పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణ ట్రాకర్ జిల్లా కో - ఆర్డినేటర్ శ్రీనివాసరావు మరియు చిల్లకల్లు సీడీపీఓ . జె . లక్ష్మి భార్గవి మరియు సూపర్ వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొనటం జరిగింది.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్!!

### కాంగ్రెస్ పార్టీ నాయకుల శుభాకాంక్షలు




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలో గోపాల్పేట్ రోడ్డు ఈద్గా దగ్గరికి వెళ్లి బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ గవనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ అందరు కలిసి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ముస్లిం సోదరులకు పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మరియు వనపర్తి పట్టణంలో ముస్లిం సోదరులు ఈ బక్రీద్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం, లక్ష్మీ రవి యాదవ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, భువనేశ్వరి శ్యామ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి ,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి, మన్నెంకొండ ,సుక్కరాజు, దేవన్న నాయుడు, సింగోటం నాయుడు ,శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, తాడిపర్తి శంకరయ్య, శివ గౌడ్, ఆవుల రాజేష్ ,ఉంద కోటి కృష్ణ, వాకిటి నారాయణ, శేఖర్ రెడ్డి, నక్క రాములు, కార్తీక్, నరేష్ సాగర్ ,శశాంక్ సాగర్, ఉదయ్ కుమార్, కొమ్ముటిల్లు, ఈరపోగు శ్రీనివాసులు, కందికోట శ్రీను, పి వెంకటేష్ ,గజ్జల విజయ్, మలంక రాజు, శ్రీశైలం, శివ, కురటి నరేష్ ,రాములు, తదితరులు పాల్గొన్నారు,




## త్యాగానికి ప్రతిక బక్రీద్ పండుగ...

### అప్సర్ బాయ్ కి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు....



మెదక్,(గౌతమ్ న్యూస్ ): బక్రీద్ సందర్భంగా స్నేహితులకు తేనేటి విందు డాక్టర్ అప్సర్ బాయ్ ఆర్.ఎం.పి పిఎంపీల చేగుంట మండల అధ్యక్షులు ఆహ్వాన మేరకు ఇంటికి వెళ్లిన స్నేహితులు వెళ్లి తేనేటి విందును స్వీకరించిన మిత్రులు భాగ్యరాజ్, నర్సింగరావు కుమ్మరి రమేష్, దొంతి యాదగిరి,అనిల్, రవి, మహేష్, మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్సర్ బాయ్ మాట్లాడుతూ ప్రార్థనల అనంతరం శాంతి సందేశాన్ని, దైవ ప్రవక్త ఇబ్రహీం ను అనేక సందర్భాల్లో పరీక్షలు పెడతాడని అన్నారు. ప్రవక్త దైవ ప్రసన్నం కొరకు ఇబ్రహీం తన ఏకైక ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి సిద్ధపడతాడని అన్నారు. అనంతరం నాకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాతోటి మిత్రులు భాగ్యరాజ్, నర్సింగరావు, కుమ్మరి రమేష్ , దొంతి యాదగిరి, అనిల్, రవి, మహేష్, మురళి, ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గిరిజన బాలికను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ దోషులను వెంటనే శిక్షించి, మైనర్ బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి గుగలోతు రవి నాయక్ తెలంగాణ ఉద్యమకారులు, చిన్న గూడూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు, సురేష్ నాయక్**



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, ఎల్లంపేట గ్రామ పరిధి లక్ష్మీ తండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం హైదరాబాదుకి వలసవెళ్లి మియాపూర్ పరిధిలో ఏటిగడ్డ తండాలో నివాసం ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బానోత్ నరేష్ కుమార్తె బి.వసంత (12) సంవత్సరాలు తేదీ 07.06.2024న ఉదయం చాక్లెట్ కోసమని కిరాణం దుకాణంకి వెళ్ళింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల హైదరాబాదులో వెతికారు ఎక్కడ కనిపించలేదు చివరికి 14.6.2024 శుక్రవారం ఉదయం 9:30 కి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తకుప్పలు పాపను అత్యాచారం చేసి హత్య చేసి తగలబెట్టిన దృశ్యం కొంత మంది చూసి సమాచారమిచ్చారు. అప్పటికి పాప బతికి ఉందని ఉత్సాహముతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు శవమయి కనిపించడంతో చూసి కన్నీరు మునిరై ఏడుపులు మొదలుపెట్టడంతో చుట్టుపక్కల వాళ్ళు గుమ్మిగూడారు. పాప శవం అయి పడి ఉండడంతో పోలీసులు అయ్యో పాపం అని హితో బోధించారు. సరైన టైంలో పోలీసులు ప్రయత్నం చేసి ఉంటే తమ పాప బ్రతికి ఉండేదని వాళ్లు అన్నారు. అక్కడ సీసీ కెమెరా లేవని నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి వదిలించుకున్నారు. చివరికి తల్లిదండ్రులు మూఢనమ్మకంతో మంత్రాల దగ్గర సాములతో వెళ్లి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. వారు మీ పాప బతికే ఉందని హితబోధన చేశారు తప్ప చివరికి పాపనీ కాపాడలేకపోయారు. చివరికి చూసేసరికి పాప కూడా మిగలలేదు. తక్షణమే వసంత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వసంత తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి ఎల్ హెచ్ పి ఎస్ బృందం పరామర్శించి, చిన్నారి వసంత చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఎల్ హెచ్ పి ఎస్ పార్లమెంట్ ఇన్చార్జి రాందాస్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మంగిలాల్ నాయక్,శివ వర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ ఉద్యామం మాదిగల భూములను ఆక్రమించిన వారిని వదిలిపెట్టము

- భూ రికార్డులో అవినీతికి పాల్పడిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలి
- గుగ్గిల్ల పీరయ్య మాదిగ
- ఎమ్ఆర్పిఎస్ జాతీయ నాయకులు
- భూదాన్ భూములను మాదిగలకు అప్పచెప్పాలి
- లబ్ధిదారులకు న్యాయం చేయాలి
- భూకబ్జాలకు పాల్పడుతున్న బేత నర్సిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి ఖమ్మం జిల్లా
- ఆర్ ర్టీసీ ఉప్పలయ్య, రాజారాం ల మీద చర్యలు తీసుకోవాలి
- దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ
- ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా, మల్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో ధామ్య తండ గ్రామ పంచాయతీ శివార్లో ఉన్న భూమి సర్వే నెంబర్ 392, 394, 395, 396, 398, లు 1959-1960 సంవత్సరంలో అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ ఉద్యామం ద్వారా మల్యాల గ్రామంలోని పేదలైన మాదిగలకు 60 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఈ భూమి మాదిగలు సాగు చేసుకుంటున్న సందర్భంగా స్థానికంగా గ్రామంలో ఉన్నటువంటి బీసీ కులాలు మాదిగలను భూమి మీదకు రాకుండా ఆక్రమించారు. 1960 నుండి 2020 వరకు లబ్ధిదారుల పేరు మీద అడంగల్ పహానికి ఉన్నవి. ఈ భూ-సమస్య మీద మాదిగలు 1999లో ఎమ్మెల్యేగా ఉన్నటువంటి శ్రీరాం భద్రయ్య కి విన్నపించుకోగా సమస్య పరిష్కారం చేస్తా అని చెప్పి ఎమ్మెల్యే 30 ఎకరాల్లో ఆక్రమించి తోట వేసుకోవడం జరిగింది. ఎదురు తిరిగిన మాదిగలను చంపుతామని బెదిరించారు. 2020 సంవత్సరంలో తెలంగాణ నూతన పట్ట పాసుపుస్తకాలు జారి చేసే క్రమంలో మాదిగల పేరు మీద ఉన్నటువంటి భూదాన్ భూముల రికార్డులను మహబూబాబాద్ ఎమ్ఆర్ఓ తారుమారు చేసి ఇతర కులస్థుల మీద పట్టాలు చేయడం జరిగింది. ఈ భూదాన్ భూములు ఇప్పుడు రియల్ ఎస్టేట్ భూములుగా మారుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమించి ప్లాట్స్ అమ్ముతున్నారు. వారసత్వంగా మాదిగలకు చెందాల్సిన భూమిని ఆక్రమించిన వారి మీద అలాగే అక్రమ పట్టాలు చేయడంలో సహకరించిన ప్రభుత్వ అధికారుల మీద ప్రభుత్వం విచారణ జరిపి న్యాయం చేయాలి, అలాగే రియల్-ఎస్టేట్ వ్యాపారులు కూడా తిరిగి భూములను మాదిగలకు అప్పచెప్పులని అన్నారు. ఈ కార్యక్రమంలో శాగంటి రమేష్ మాదిగ ఎమ్ఆర్పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఇరుగు రవి మాదిగ ఎమ్ఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కందిపాటి భిక్షపతి మాదిగ ఎమ్ఆర్పిఎస్ జిల్లా నాయకుడు, గుగ్గిల్ల నవీన్ మాదిగ ఎమ్ఆర్పిఎస్ జిల్లా నాయకుడు, విష్ణు మాదిగ, నాగేంద్ర బాబు మాదిగ, గురు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఈ. పి ఆపరేటర్ ఉద్యోగాలకు సర్వీసులో ఉన్న ఉద్యోగులకు ఈ నెల జూన్ 18 నుండి 21 వరకు ఎంపిక పరీక్షలు

## సింగరేణి జిఎం పర్సనల్ ,వెల్ఫేర్,ఆర్ సి దీక్షితులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ ఎ(గౌతమ్ న్యూస్ ): సింగరేణిలో ఇ.పి.ఆపరేటర్ ఉద్యోగాలకు సర్వీసులో ఉన్న ఉద్యోగుల నుండి ఎంపిక పరీక్ష మన కంపెనీలో ఖాళీగా వున్న ఇ.పి. ఆపరేటర్ ట్రైనీ ఉద్యోగాలకు గాను ఇచ్చిన సర్కులర్ ను అనుసరించి ది.18.06.2024 నుండి ది.21.06.2024 వరకు ఎంపిక పరీక్షలు ఈ క్రింది తెలుపబడిన విధముగా జరుగనున్నవి తెలిపిన సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్, వెల్ఫేర్, ఆర్ సి దీక్షితులు. క్రమ సంఖ్య ఏరియా డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్ష నిర్వహించు ప్రదేశం తేదీలు

1. కొత్తగూడెం రీజియన్ Prof.జయశంకర్ గ్రౌండ్స్, గౌతంపూర్, కొత్తగూడెం 18.06.2024 నుండి 19.06.2024 వరకు 2. ఆర్.జి-1జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్స్, ఆర్.జి-1 18.06.2024 నుండి 20.06.2024 వరకు 3. ఆర్.జి-2, ఆర్.జి-3 & APA రాణి రుద్రమదేవి స్టేడియం గ్రౌండ్స్, సెంటినరి కాలనీ, ఆర్.జి-3 18.06.2024నుండి 20.06.2024 వరకు 4.భూపాలపల్లిడా.బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంగ్రౌండ్స్, భూపాలపల్లి 18.06.2024 నుండి 19.06.2024 వరకు 5.శ్రీరాంపూర్ప్రగతిస్టేడియంగ్రౌండ్స్, శ్రీరాంపూర్ 18.06.2024 నుండి 21.06.2024 వరకు 6. మందమర్రి, బెల్లంపల్లి ఎస్.సి. హెచ్ స్కూల్ గ్రౌండ్స్, మందమర్రి 18.06.2024 నుండి 19.06.2024 వరకు. పైన తెలిపిన ఉద్యోగముల కొరకు దరఖాస్తులు వచ్చిన వాటిలో అన్ని అర్హతలు ఉన్నటువంటి 1705 మంది అభ్యర్థులకు ఇప్పటి వరకు కాల్ లెటర్లు పంపడం జరిగింది. వీరికి డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహించి దానిలో ఉత్తీర్ణులైన వారికి ది. 30.06.2024 నాడు సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ - పి.జి. కళాశాల, కొత్తగూడెం నందు వ్రాత పరీక్ష నిర్వహించబడును. డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ కు గాను 60 మార్కులు కేటాయించడమైనది. దీనిలో ఉత్తీర్ణులైనవారు వ్రాత పరీక్షకు అర్హత పొందుతారు. వ్రాత పరీక్షను తెలుగు మాధ్యమంలో నిర్వహిస్తారు మరియు సిలబస్ వివరములు కాల్ లెటర్ ద్వారా తెలియబరచడమైనది. వ్రాత పరీక్షకు కేటాయించిన 25 మార్కులకు గాను 60 ప్రశ్నలకు మల్టిపుల్ ఛాయిస్ క్రింద 4 జవాబులు ఇవ్వబడతాయి. అట్టి జవాబుల్లో ఒక్కటి మాత్రమే సరియైన సమాధానముగా ఉంటుంది. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి అసెస్మెంట్ మార్కులు మరియు డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్ష మార్కులు కలిపి, అభ్యర్థుల ఫైనల్ మార్కుల జాబితా అదే రోజు హెడ్ ఆఫీసు నోటీస్ బోర్డు నందు అతికించబడును. ప్రతి అభ్యర్థి పైన తెలుపబడిన డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్షలో కనీసం 50 శాతం అనగా 30 మార్కులు వచ్చినవారు మాత్రమే తదుపరి పరీక్ష అయినటువంటి వ్రాత పరీక్షకు అనుమ తించబడతారు. వ్రాత పరీక్ష నందు ఓ.సి అభ్యర్థులు 30 శాతము, బి.సి. అభ్యర్థులు 25 శాతము మరియు ఎస్.సి/ ఎస్.టి అభ్యర్థులు 15 శాతము మార్కులు పొందిన వారిని ఉత్తీర్ణులుగా పరిగణించబడును. అట్టి ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు స్థానిక అభ్యర్థులకు కేటాయించిన రిజర్వేషన్ అనుసరించి ఇ.పి. ఆపరేటర్ పోస్టుల ఖాళీలు భర్తీ చేయబడును. ఈ ఎంపిక ప్రక్రియలన్నీ పూర్తిగా కంప్యూటర్ ద్వారా, మానవ ప్రమేయం ఏ మాత్రము లేకుండా, నిష్పక్షపాతంగానూ, చట్టబద్ధంగాను తగిన భద్రతా మరియు విజిలెన్స్ ఏర్పాట్ల మధ్య పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోబడినవి. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్ష మొత్తమును వీడియో తీయుటకు ఏర్పాట్లు జరిగియున్నవి. కావున అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా మధ్య దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలియజేయడమైనది. కొద్దిమందిఉద్దేశ్యపూర్వకముగా సృష్టించే పుకార్లను నమ్మి అభ్యర్థులు అనవసరమైన అనుమానాలకు ఆందోళనలకు గురికావద్దని తెలియజేస్తున్నాము. ఎంపిక మొత్తము పూర్తిగా మెరిట్ ఆధారముగా నిర్వహించబడును. ఈ ప్రక్రియలో ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేస్తుంటే వాటి ఆధారములతో కూడిన సమాచారము ఏదైనా లభించినచో, కంపెనీ ఉన్నతాధికారులకు గాని, విజిలెన్స్ అధికారులకు గాని తెలియజేసిన యెడల వెంటనే తగు చర్యలు తీసుకొనబడును.

# భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలంలో "స్వచ్ఛందంగా బంద్ "...





నర్సాపూర్ (గౌతమ్ న్యూస్ ): బక్రీద్ పండుగ సందర్భంగా మొన్న మెదక్ పట్టణంలో ఆవులను తరలిస్తున్న సందర్భంలో బీజేపీ, బీజేవైఎం, హిందూ వాహిని, గోరక్షక్ నాయకులు ఆవులు ఉన్న వాహనాన్ని అడ్డుకోవడం జరిగింది. అందుకు గాను కొందరు వ్యక్తులు బిజెపి, గోరక్షక్ నాయకులపై కత్తులతో దాడి చేయడం జరిగింది. ఈ విషయమై నిన్న మెదక్ పట్టణంను స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. కావున అధికార కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే కనుసైగల్లో మెదక్ పోలీసులు ఒక వర్గం వారికి వత్తాసు పలుకుతూ మరొక వర్గం వారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయమై బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు మరియు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా ఈరోజు మెదక్ జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా శివ్వంపేట మండలంలో కూడా స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల, మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు కొండల్ రావు, యువ నాయకులు శ్యామ్, భజరంగీ సురేష్, అంజి, తేజ, లోకేష్, సుధాకర్, రాంసింగ్ నాయక్, నవీన్, కృష్ణ, శ్రీకాంత్, అశోక్, శేఖర్, నాగరాజు, గొల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో చేయూత



బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని రామచంద్ర పురం గ్రామానికి చెందిన అంగోత్ మంగమ్మ అకాల మరణం చెందడం జరిగినది.తన దశదిన కర్మలకు బి అర్ ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ సహకారంతో గణేషన్న యువ సైన్యం తమ వంతు సహాయంగా యాభై కేజీల బియ్యం,వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన రామచంద్రాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బానోత్ లాక్ పతి,తొట్టి హరీష్, చింత నారాయణ,తొట్టి అనిల్, గుగులోతు నాను,గుగులోతు ప్రసాద్,బానోత్ రామన్న ఆంగోత్వీ,రన్న,నాము, మూర్తి తది ఇతరులతో కలిసి మరణించిన ఆంగోత్ మంగమ్మ గారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

## సీజన్ వ్యాధుల పై విద్యార్థులు అప్రమత్తం గా ఉండాలి



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జేవీఎల్ శిరీష జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మలేరియా అధికారి శ్రీనివాసరావు ఆదేశానుసారం రాబోయే వర్షాకాలంలో గురుకుల పాఠశాలల్లో మరియు వసతి గృహాలల్లో ఉండి చదువుకునే విద్యార్థిని విద్యార్థులను కీటక జనిత వ్యాధుల నుండి కాపాడుకోవడం కోసం ముందస్తు చర్యలలో భాగంగా ఆల్ఫా సైఫర్ మిత్రిన్ ఇండోర్ రేసిడ్యూల్ స్ప్రే అనే మందును టేకులపల్లి మండలంలోని వసతి గృహాలలో సోమవారం పిచికారి చేయడం జరిగింది. ఈ మందు పిచికారి చేయడం వల్ల దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులు అయినా మలేరియా డెంగ్యూ, గున్యా, మెదడు, వాపు బోదకాలు తదితర వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అనిమండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ అన్నారు సోమవారం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ కస్తూరాబాద్ గాంధీ బాలికల హాస్టల్ సెల్ఫ్ మేనేజ్మెంట్ గర్ల్స్ హాస్టల్ సెల్ఫ్ మేనేజ్మెంట్ బాయ్స్ హాస్టల్ బద్దుతండలోని ఏకలవ్య గురుకులం కోయగూడెం ఆశ్రమ పాఠశాల నందు పిచికారి చేయడం జరిగింది చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ నాగబండి వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ లు భద్రయ్య సంతు చైతన్య భరత్ సైదులు వైద్య సిబ్బంది దానసరి రాంబాబు రమా కుమారి స్వప్న చంద్రకళ ఆశా కార్యకర్తలు లక్ష్మి మంగ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేస్తున్న రోహిత్

### నాకు న్యాయం చేయాలని ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం:



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** నాకు న్యాయం చేయాలని ఆటో డ్రైవర్ పెట్రోల్ పోసుకోని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. బాధితుడు గోస రోహిత్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం మొక్కంపాడు గ్రామానికి చెందిన రోహిత్ ఇటీవల కాలంలో కొత్తగా బజాజ్ ఆటోను తీసుకొని టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ ఆటో అడ్డాలో ఆటోను సీరియల్లో పెట్టాడు. రెండు రోజుల క్రితం ఆటో యూనియన్ సభ్యులలో ఒక్కరితో గొడవ పెట్టుకున్నాడు. నిన్న ఆదివారం ఉదయం 8.30గంటలకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనితో రాత్రి 10.30గంటల సమాయంలో టేకులపల్లి నుంచి బోడు వెళ్లు రోడ్డులో మంగళ్ తండా సమీపాన గుర్తు తెలియాని వ్యక్తులు రోహిత్పై దాడి చేశారు.దానితో రోహిత్ మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం బోడు రోడ్డు సెంటర్ ఆటో అడ్డాకు వచ్చి తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని పోలీసులు న్యాయం జరిగేలా చూడాలని లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానని అడ్డపై నిల్చున్నాడు పోలీస్ లు వచ్చి అతనికి నచ్చ చెప్పి తీసుకువెళ్లారు. పోలీస్ లు నాకు న్యాయం చేయాలనీ రోహిత్ కోరారు.

## ఈద్గా వద్ద ప్రార్ధనలు చేస్తున్న ముస్లిం సోదరులు



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండల కేంద్రంలో ఈద్గాహ్ వద్ద ప్రత్యేక ప్రార్ధనలు ఘనంగా వేడుకలు నిర్వహించిన ముస్లిం సోదరులు. సోమవారం టేకులపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ పురస్కరించుకోని టేకులపల్లి మసీద్,బేతంపూడి దర్గా కమిటీ సభ్యులు టేకులపల్లి ఈద్గాహ్ వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి, బేతంపూడి దర్గా కమిటీ సభ్యులు,మండలానికి చెందిన వివిధ గ్రామాల ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకుల విద్యాలయంలో మంత్రి సీతక్క పర్యటన



మహబూబాబాద్(గౌతమ్ న్యూస్ ): జిల్లా కురవి ఏకలవ్య గురుకుల విద్యాలయంలో



మంత్రి సీతక్క, యంపి బలరాంనాయక్, ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్.., జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.., ఆర్డీవో అలివేలు, కురవి జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, తదితరులు..

## అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

### రామగిరి భిక్షం, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు



బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో, 26వ తేదీన జరిగే అఖిలభారత రైతుకులి సంఘం జిల్లా జనరల్ కౌన్సిలింగ్ జయప్రదం చేయాలని ఆ సంఘం బయ్యారం మండల అధ్యక్షుడు రామగిరి బిక్షం పిలుపునిచ్చారు. స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అన్నపూర్ణగా కీర్తించబడే దేశంలో అడగడుగునా అవమానాలకు గురవుతున్నాడని,విత్తనాలు కొనే దగ్గర నుండి పంటను బజార్లో అమ్ముకొనే వరకు దగా చేయబడుతున్నాడని,విత్తనం కార్పోరేట్ల చేతిలో బంధి అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్ వ్యవస్థను కొద్దిమంది వ్యాపార దిగ్గజాలే శాసిస్తున్నారని,పంటకు గిట్టుబాటు ధరలేదని,మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భీమాసౌకర్యం కల్పించాలని, రుణప్రణాళిక రూపొందించి అమలుపరచాలని వారన్నారు.పాలకుల పుణ్యాన కునారిల్లుతున్న వ్యవసాయ రంగాన్ని బ్రతికించటానికి రైతు మాత్రమే అష్టకష్టాలు పడుతున్నాడని,పుట్టెడు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భూమిపై వ్యాపారం చేసేవాడు కోట్లకు పడగలెత్తుతుంటే వ్యవసాయం చేసేవాడు పాతాళానికి జారిపోతున్నాడని వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, బి రెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, జరిపోతుల బుచ్చయ్య,నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరరావు,రెడ్డి మల్ల విశ్వనాథం,నిడికొండ మహేష్,ఊకె శేష తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత మృతి

### ప్రేమికుడు ఆత్మ హత్య యత్నం. చావు బతుకుల మద్య ప్రేమికుడు

బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** కట్టుకున్నవాడు కాదని వెళ్లిపోవడంతో బ్రతుకు తెరువు కోసం ఓ మహిళ తమ తల్లిదండ్రులకు వద్ద నివసిస్తూ పనిచేసే చోట యువకుడితో ప్రేమలో పడటంతో విషయం తెలుసుకున్న భర్త తరపు బంధువులు



పంచాయతీ పెట్టి సమస్యను పరిష్కరించే క్రమంలో ప్రేమికుడి ఇంటిలో ఆత్మ హత్య సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండలంలోని కోటగడ గ్రామపంచాయతీ చెందిన కొట్టెం రవళి 23 సంవత్సరాలు కుటుంబ కలహాలతో ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది.



మృతురాలికి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరగగా భర్త తో విడిపోయి వేరుగా ఉంటూ తన జీవనాధారం కోసం భువనగిరిలో కోళ్ల ఫారం లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుంది.అక్కడే పనిచేస్తున్న అదే గ్రామానికి చెందిన యువకుడు మెండు రాఘవేందర్ పరిచయమై తర్వాత ప్రేమగా మారి మారినట్లు స్థానికులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న మొదటి భర్త తమ కుల పంచాయతీ పెట్టే క్రమంలో ఈ ప్రేమ జంట వారి సొంత గ్రామం కోడగడ్డ గ్రామానికి గత మూడు రోజుల క్రితం స్వగ్రామం నకు



రావడంతో, కుటుంబ కలహాల తట్టుకోలేక ఆ మహిళ ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి సంఘటన చూసిన ప్రేమికుడు కత్తితో గాయపరుచుకొని ఆత్మా యత్నానికి పాల్పడగా, తీవ్ర గాయాలతో చావు బతుకుల మధ్య ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు 108 వాహనంలో క్షత గాత్రున్ని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. దీనిపై ఎస్ ఐ ఉపేందర్ వివరణ కోరగా మృతి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతురాలి మొదటి భర్త బంధువులు కేసు పెట్టగా భువనగిరి పిఎస్ లో అక్కడ కేసు నమోదుచేసినట్లు సమాచారం.

## సోమవారం పోలవరం అంటూ ప్రకటించిన చంద్రబాబు ఇవాళ ప్రాజెక్ట్ను సందర్శించారు

కురవి(**గౌతమ్ న్యూస్ ):** నాలుగైదు గంటలపాటు ప్రాజెక్ట్ అంతా పరిశీలించిన సీఎం.. అనంతరం మీడియా మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరంను చూసి తీవ్ర బాధ, ఆవేదనకు లోనయ్యారు. ప్రాజెక్ట్ ఈ పరిస్థితికి తెచ్చింది గత ప్రభుత్వమేని కన్నెర్రజేశారు. ఇక తొలిసారి జగన్



గురించి మాట్లాడిన చంద్రబాబు.. ' వైఎస్ జగన్ రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి ఏపీకి శాపంగా మారారు. ఆయన రాజకీయాల్లోకి రాబట్టే ఇప్పుడు ఈ పరిస్థితి (పోలవరం ప్రాజెక్ట్కు) వచ్చింది. ఆయన రావడం తప్పు కాదు.. క్షమించరాని నేరం. అప్పటి నా..కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. అధికారంలోకి వస్తూనే ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. 480 కోట్లతో అత్యవసరంగా నిర్మిస్తే, దానిని అలా చేశారు. పోలవరం విషయంలో




వైఎస్ జగన్ క్షమించరాని తప్పు చేశారు' అని గట్టిగానే చంద్రబాబు చురకలు అంటించారు. బాబు మొదలెట్టేసినట్టే! వాస్తవానికి విమర్శలు, కౌంటర్లకు చంద్రబాబు కాస్త దూరంగానే ఉంటారన్న విషయం అందరికీ తెలిసిందే. పైగా.. వైఎస్ జగన్ ఇంత ఘోరంగా ఓడిపోయాక ఎక్కడా విమర్శలు కానీ, కనీసం ఆయన మాట కూడా చంద్రబాబు నోట రాలేదు. అయితే.. ఇవాళ పోలవరం ప్రాజెక్టు పరిస్థితి చూశాక తీవ్ర ఆవేదన, బావోద్వేగతంతోనే సీఎం ఇలా మాట్లాడారని రాజకీయ విశ్లేషకులు, టీడీపీ కీలక నేతలు చెబుతున్నారు. సో.. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు ఇప్పుడే మొదలుపెట్టారని అర్థం చేసుకోవచ్చన్న మాట. ఇక ముమ్ముందు వైఎస్ జగన్కు సినిమానే కనిపిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదేమో. చంద్రబాబు విమర్శలకు బహుశా వైసీపీ నుంచి కనీసం స్పందన కూడా రాకపోవచ్చని.. మాట్లాడే నేతలే లేరని టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో చెప్పుకుంటున్న పరిస్థితి. ముమ్ముందు చంద్రబాబు ఏ రేంజిలో సినిమా చూపిస్తారో.. ఏమేం జరుగుతాయో వేచి చూడాల్సిందే మరి.

## యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన.!



యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతి పెద్ద సవాల్ అని రాయిటర్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో పాల్గొన్న పలువురు ఆర్థిక వేత్తలు కొద్దిరోజుల క్రితం అభిప్రాయపడ్డారు. ఆ సంస్థ సంప్రదించిన ఆర్థిక నిపుణుల్లో 60 శాతం మంది నిరుద్యోగ రక్కసి దేశాన్ని పీల్చి పిప్పి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 30 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం, ఆరు శాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుగు శాతం మంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. దశాబ్దకాలం పాటు అనుసరించిన ఉపాధి రహిత అభివృద్ధి విధానాల వల్ల నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని, ఫ్యాక్టరీలలో పూర్తికాలం పని ఉండని పరిస్థితి నెలకొందని, దీంతో అభివృద్ధిలో శ్రామిక శక్తి రేటు గణనీయంగా పడిపోతోందని ప్రసిద్ధ ఆర్థికవేత్త కునాల్ కుందు అభిప్రాయపడ్డారు. పనిచేసే వారికి కూడా పాక్షిక ఉద్యోగ–ఉపాధి పరిస్థితులు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయని, ఫలితంగా వ్యక్తుల ఆదాయం గణనీయంగా తగ్గుతోందని, దీని ప్రభావం సరుకుల డిమాండ్ మీద పడుతోందని కూడా ఆయన విశ్లేషించారు. ప్రపంచబ్యాంకు మాజీ ఆర్థిక సలహాదారు డాక్టర్ కౌశిక్ బసు ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలోని యువతలో నిరుద్యోగం పెరుగుతోందని గత నెలాఖరులో పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) గణాంకాలను ఉదహరిస్తూ ఆయన ట్వీట్ చేశారు. 'నినాదాల వెనుక దాక్కోవడం మానేయాలి. రాజకీయాలను పక్కనపెట్టాలి. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.' అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగ తీవ్రతకు కొన్ని ఉదాహరణలు మాత్రమే! నిజానికి దేశంలో ఉద్యోగ, ఉపాధి వనరులకు కొదవేం లేదు. గత ఏడాది పార్లమెంటుకు ఇచ్చిన రాత పూర్వక సమాధానంలో మార్చి 2021 నాటికి దేశ వ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనే ఈ ఖాళీలున్నాయని, ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని తెలిపింది. ఇవి కాక, వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి. ప్రైవేటు రంగం సృష్టించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ తక్కువేం కాదు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఈ దుస్థితి దేనికంటే ప్రభుత్వాలు అనుసరించే విధానాలే కారణమని సమాధానం! అంతర్జాతీయ పెట్టుబడి, దానికి మిత్రులైన దేశీయ కార్పొరేట్–ద్రవ్య పెట్టుబడి ముఠా విధించే షరతుల కారణంగా రూపొందించుకునే ఈ విధానాల చట్రం నుండి బయటకు రావడం ద్వారా నిరుద్యోగ సమస్యను ఎలా పరిష్కరించవచ్చో ప్రఖ్యాత ఆర్థిక వేత్త ప్రభాత్ పట్నాయక్ సోదాహరణంగా వివరించారు. 'ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడం ద్వారా నిరుద్యోగాన్ని తగ్గించాలి. వ్యయానికి కావాల్సిన వనరులను సమకూర్చుకోవడం కోసం సంపద పన్ను, వారసత్వ పన్నును విధించాలి. దీనివల్ల ఉద్యోగాలు పెరగడంతో పాటు, సమాజంలో అసమానతలను తగ్గించవచ్చు' అని ఆయన వివరించారు. విద్య, వైద్య రంగాల్లో ఉన్న ఖాళీలను ముందు భర్తీ చేయాలని, ఈ రంగాల్లో అదనపు పోస్టులను మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఈ చర్యలతో పాటు ఉపాధి హామీ చట్టం కింద పనులను పరిమితులు ఎత్తివేయాలని, గ్రామాల్లో అడిగిన వారందరికీ పని చూపించాలని, పట్టణాల్లో కూడా దాన్ని అమలు చేయాలని సూచించారు. తద్వారా వినిమయ సరకులకు డిమాండ్ పెరుగుతుందని, ఫలితంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంతో పాటు, అదనపు ఉత్పత్తి కోసం పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సి వస్తుందని, ఇది మళ్లీ ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపునకు దారీ తీస్తుందని ప్రభాత్ పట్నాయక్ వివరించారు.

ఆయనే కాదు, 2030 నాటికి ప్రైవేటు రంగంలో 10 కోట్ల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని 'పిహెచ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ ' తాజాగా ప్రభుత్వానికి సూచించింది. పార్లమెంటులో బిజెపి బలం గణనీయంగా తగ్గడం వెనుక నిరుద్యోగుల ఆగ్రహం కూడా ఒక కారణం. పాలక పెద్దలు దీనిని గమనించి అయినా ఉపాధి కల్పన పట్ల శ్రద్ధ వహిస్తారో లేదో త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో తేలనుంది.

## వయనాడ్ వదులుకోనున్న రాహుల్.. కీలక ప్రకటనకు రెడీ




న్యూఢిల్లీ: పోటీ చేసిన రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉండటంతో కీలక ప్రకటనకు సిద్ధమవుతున్నారు. గాంధీ కుటుంబ నియోజకవర్గంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి సీటును ఉంచుకుని, కేరళలో గెలిచిన వయనాడ్ సీటును రాహుల్ వదులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనిపై సోమవారం సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ పార్టీ సమావేశమై ఒక నిర్ణయాన్ని ప్రకటించనుంది. రాహుల్ ఏ నియోజకవర్గాన్ని వదులుకుంటున్నారనే సమాచారాన్ని లోక్‌సభ సెక్రటేరియట్‌కు తెలియజేయడానికి ఇవాళే చివరిరోజు. వయనాడ్ నుంచి ప్రియాంక కాగా, రాహుల్ వదులుకోవాలనుకుంటున్న వయనాడ్ నియోజకవర్గం నుంచి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాని పోటీలోకి దించనున్నారని, తద్వారా ఈ సీటును కూడా కాంగ్రెస్ తిరిగి నిలబెట్టుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. లోక్‌సభ విపక్ష నేత పగ్గాలు చేపడతారా మరోవైపు, లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ ఆశిస్తుండగా, రాహుల్ మాత్రం ఇందుకు సుముఖంగా లేరని పార్టీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరిస్తే ఆయనకు క్యాబినెట్ ర్యాంకు హోదా, ఇండియా బ్లాక్ భాగస్వాముల మధ్య మంచి సమన్వయం సాధించేందుకు వీలున్నప్పటికీ ఆయన మాత్రం ఆ బాధ్యతను స్వీకరించేందుకు ఇష్టపడటం లేదని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి తెలియజేశారని కూడా తెలుస్తోంది.

## ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థగా ఎన్‌సిఇఆర్‌టి



న్యూఢిల్లీ : 2014 నుండి ఎన్‌సిఇఆర్‌టి ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సోమవారం విమర్శించారు. పెద్ద ఎత్తున రాజ్యాంగంపై దాడికి దిగుతోందని మండిపడ్డారు. నీట్ 2024 ఫలితాల్లో గ్రేస్ మార్కులపై ఎన్‌సిఇఆర్‌టిని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) తప్పుపట్టిందని ఎక్స్‌లో తెలిపారు. ఈ చర్య ఎన్‌టిఎ సొంత వైఫల్యాల నుండి దారి మళ్లించేందుకేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌సిఇఆర్‌టి వృత్తిపరమైన సంస్థ కాదన్నది వాస్తవమని, 2014 నుండి ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థగా పనిచేస్తోందని ధ్వజమెత్తారు. సవరించిన 11వ తరగతి పొలిటికల్ సైన్స్‌లో లౌకికవాదం అంశాన్ని తప్పుగా పేర్కొందని, రాజకీయ పార్టీల విధానాలను పరిగణనలోకి తీసుకుందని అన్నారు. లౌకికవాదం భారత గణతంత్ర రాజ్యానికి మూల స్తంభంగా పేర్కొన్న రాజ్యాంగ ప్రవేశికపై ఎన్‌సిఇఆర్‌టి దాడికి దిగుతోందని మండిపడ్డారు. రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో లౌకిక వాదం ముఖ్యమైన భాగమని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో స్పష్టం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్ఇఆర్‌టి లక్ష్యం పాఠ్యపుస్తకాల రూపొందించడమని, రాజకీయ పార్టీల కరపత్రం, ప్రచారాలను తయారు చేయడం కాదని అన్నారు. ఎన్‌సిఇఆర్‌టి అంటే 'నాగపూర్ లేదా నరేంద్ర కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్' కాదని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎ1.0 ప్రభుత్వం తమకు అనుకూలంగా లేవని వాస్తవాలను విద్యార్థులకు బోధించకుండా దాచిపెట్టడం సిగ్గుచేటని టిఎంసి నేత సాకేత్ గోఖలే విమర్శించారు. ఈ లాజిక్ ప్రకారం .. హింసాత్మక, అణచివేయబడిన అంశాలైన వరల్డ్ వార్ గురించి కూడా ప్రస్తావించకూడదని అన్నారు. నేరపూరిత వ్యక్తులు, తిరుగుబాటుదారులుగా బిజెపి, మోడీ చరిత్రకెక్కడం సిగ్గు చేటని, విద్యార్థుల నుండి వాస్తవాలను ఎందుకు దాచిపెడుతున్నారని అన్నారు.

## మణిపూర్‌లో జరిగిన హింసపై అమిత్ షా సమీక్ష..



ఏడాది కాలంగా జాతి హింసకు గురవుతున్న మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సమీక్షించనున్నారు. ఈ అత్యున్నత స్థాయి సమావేశానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర భద్రతా బలగాలకు చెందిన సీనియర్ అధికారులు హాజరుకానున్నారు. అందుకోసమని.. ఆదివారం రోజున మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉయికే సమీక్ష కోసం వచ్చారు. ఈ క్రమంలో.. ఈశాన్య రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించనున్నారు. మణిపూర్‌లో 2023 మే 3న షెడ్యూల్డ్ తెగ హోదా కోసం.. మెజారిటీ మెయిటీ కమ్యూనిటీ డిమాండ్‌కు వ్యతిరేకంగా రాష్ట్రంలోని కొండ జిల్లాల్లో గిరిజన సంఘీభావ యాత్ర తర్వాత హింస చెలరేగింది. అప్పటి నుండి హింస కొనసాగుతూనే ఉంది. ఈ హింసలో కుకీ, మెయిటీ వర్గాలకు చెందిన 220 మందితో పాటు కొందరు భద్రతా సిబ్బంది మృతి చెందారు. మణిపూర్ జనాభాలో మెయిటీలు దాదాపు 53 శాతం ఉన్నారు. వీరు ఎక్కువగా ఇంఫాల్ లోయలో నివసిస్తుంటారు. మరోవైపు.. నాగాలు, కుకీలను కలిగి ఉన్న గిరిజనులు 40 శాతం ఉన్నారు. వీరు కొండ జిల్లాలలో నివసిస్తుంటారు. మరోవైపు.. మణిపూర్ లో ఏడాది తర్వాత కూడా శాంతి లేకుండా పోవడంపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. కలహాలతో దెబ్బతిన్న ఈశాన్య రాష్ట్రంలోని పరిస్థితిని ప్రాధాన్యతతో పరిగణించాలని అన్నారు. జూన్ 10న నాగ్‌పూర్‌లో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ ట్రైనీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది కాలంగా మణిపూర్ శాంతి కోసం ఎదురు చూస్తోందని.. పదేళ్ల క్రితం మణిపూర్‌లో శాంతి నెలకొందని.. అక్కడ తుపాకీ సంస్కృతి అంతమైపోయినట్లు అనిపించిందని.. కానీ రాష్ట్రంలో ఒక్కసారిగా హింస మొదలైందని తెలిపారు.

## గెలుపు కోసం పావులు కదుపుతున్న బీజేపీ



న్యూఢిల్లీ,: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అందుకోలేక పోయింది. దాంతో కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్య పక్షాల పాత్ర కీలకంగా మారాయి. అయితే భవిష్యత్తులో ఈ తరహా ఫలితాలు పునరావృతం కాకుండా బీజేపీ అగ్రనాయకత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది. మరోవైపు దేశంలోని నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు మరికొద్ది నెలల్లో ఎన్నికల నగారా మోగనుంది. ఈ నేపథ్యంలో ఆ యా రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించు కోందుకు ఆ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా పావులు కదుపుతుంది. ఆ క్రమంలో ఆ యా రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌చార్జ్‌లతోపాటు కో ఇన్‌చార్జ్‌ను నియమించింది. అందుకు సంబంధించిన నియమకాలను న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయం సోమవారం ప్రకటించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్‌ను నియమించింది. అలాగే ఆ రాష్ట్ర ఎన్నికల కో - ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను నియమించింది. ఇక ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను నియమించింది. ఆ రాష్ట్ర ఎలక్షన్ కో - ఇన్‌చార్జ్‌గా అసోం సీఎం హేమంత్ బిశ్వాస్ శర్మను నియమించింది. జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని నియమించింది. హర్యానా ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ధర్మేంద్ర ప్రదాన్‌ను నియమించింది. హర్యానా ఎన్నికల కో- ఇన్‌చార్జ్‌గా త్రిపుర మాజీ సీఎం బిప్లవ్ కుమార్ దేవ్‌ను నియమించింది. మరోవైపు మహారాష్ట్ర, హర్యానా, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర లేదా వచ్చే ఏడాది జరగనున్నాయి. కానీ జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మాత్రం ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

# పశ్చిమ బెంగాల్ రైలు ప్రమాదం కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు, చాలా మంది మృతి...



పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో రైలు ప్రమాదం జరిగింది. కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 8 మంది చనిపోయారని, మరో 25 మంది గాయపడ్డారని నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే జోన్ సీపీఆర్వో సబ్యసాచి తెలిపారు. గాయపడినవారికి సమీపంలోని ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారని, వారిలో ఎవరికీ తీవ్రమైన గాయాలు కాలేదని చెప్పారు. మృతుల కుటుంబాలకు రైల్వే మంత్రి ఎక్‌గ్రేషియా ప్రకటించారు. చనిపోయిన వారికి 10 లక్షల రూపాయల చొప్పున, తీవ్రంగా గాయపడ్డవారికి 2.5 లక్షలు, స్వల్పంగా గాయపడ్డవారికి 50,00 రూపాయల చొప్పున ఇవ్వనున్నట్టు మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మృతులకు రూ. 2 లక్షలు, గాయపడినవారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. ఈ ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని తెలుస్తోందని రైల్వే బోర్డు చైర్మన్, సీఈవో జయ వర్మ సిన్హా చెప్పారు. సిగ్నల్‌ను గమనించకుండా నిర్లక్ష్యంగా రైలును నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అర్థం అవుతోందన్నారు. అంతకుముందు ఘటనా స్థలంలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని జిల్లా అదనపు ఎస్పీ అభిషేక్ రాయ్ చెప్పారు. "కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలు ఆగి ఉంది. దానిని వెనుకవైపు నుంచి గూడ్స్ రైలు ఢీకొట్టింది. మూడు బోగీలు పట్టాలు తప్పాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రైల్వే సిబ్బందితో పాటు స్థానిక పోలీసులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు" అని ఆయన తెలిపారు.

### స్పందించిన రాష్ట్రపతి, ప్రధాని

ఈ ప్రమాదం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం తీవ్రంగా కలచివేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమ ఆప్తులను కోల్పోయినవారికి సానుభూతి తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదం గురించి ఉన్నతాధికారులతో మాట్లాడానని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఘటనా స్థలానికి వెళ్తున్నారని ప్రధాని చెప్పారు. సహాయక చర్యలు జరుగుతున్నాయని, రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది



సహాయకచర్యల్లో పాల్గొన్నారని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించారని చెప్పారు. డార్జిలింగ్ జిల్లా ఫన్సిదేవా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యులు, అంబులెన్సులతో పాటు సహాయక సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లారని ఆమె చెప్పారు. ప్రమాదానికి గురైన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌లోని ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని నార్త్ బెంగాల్ రాష్ట్రీయ పరిబామన్ నిగమ్ (నీబీఎస్‌టీసీ) చైర్మన్ పార్థా ప్రతిమ్ రాయ్ తెలిపారు.

# పరీక్షాపే చర్చ నిర్వహించే ప్రధాని.. నీట్‌పె మాట్లాడరేం

### కేంద్రం నిర్లక్ష్య వైఖరిని వీడాలి.. సమగ్ర విచారణ జరిపించాలి

### అక్రమాల బాధ్యులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలి

### కేంద్రానికి బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్,: నీట్ నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరీక్ష రాసిన లక్షలాదిమంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు ఆదివారం బహిరంగలేఖ విడుదల చేశారు. కష్టపడి చదివి డాక్టర్ కావాలని కలలుగన్న విద్యార్థులపై, వారి తల్లిదండ్రుల ఆశలపై నీట్ వ్యవహారం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. బీహార్‌లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. ప్రతీసారి విద్యార్థులతో పరీక్షాపే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని మోదీ కీలకమైన నీట్ పరీక్షపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు నీట్ వ్యవహారంలో ఒకరిపైనా ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### అనేక అనుమానాలు.. సందేహాలు

గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకే పరీక్ష కేంద్రం నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మారులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతుందని ఆయన ఉదహరించారు. ఒక మారు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయని, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాలరోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

### గ్రేస్ మార్కులు కలపడమేంటి?

ఈ ఏడాది నీట్‌లాంటి పరీక్షల్లో గ్రేస్ మార్కులు కలపడమేమిటి అని కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ఏడాది 1,563 మందికి గ్రేస్ మారులు కలిపినట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)నే చెప్పిందని తెలిపారు. ఆ విద్యార్థులకే ఎందుకు గ్రేస్ మారులు ఇచ్చారో, దానికి ఏ ప్రాతిపదికను తీసుకున్నారో స్పష్టం చేయడం లేదని చెప్పారు. o4, -1 విధానం ఉండే ఈ ఎగ్జామ్‌లో సాధ్యంకాని విధంగా కొంతమంది విద్యార్థులకు 718, 719 మారులు రావడం కూడా మొత్తం గ్రేస్ మారుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. గ్రేస్ మారులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని, లేదంటే గ్రేస్ మారులు లేకుండా ఉన్న ర్యాంకింగ్‌నే జత చేస్తామంటూ ఎన్టీఏ పూటకో మాట మాట్లాడుతున్నదని మండిపడ్డారు. ఒక గ్రేస్ మారుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని స్పష్టంచేశారు.

### మన విద్యార్థులకు నష్టం జరిగితే పోరాటమే..

గ్రేస్ మారులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా నీట్ రాసిన తెలంగాణ విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా వారి తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో మన విద్యార్థుల తరఫున రాష్ట్ర ఎంపీలు చొరవ తీసుకోవాలని, దీనిపై సమగ్ర విచారణకు కేంద్ర సరారుపై ఒత్తిడి తేవాలని కోరారు. ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పాత్రపైనా అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కేంద్రాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో సూచించారు.

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు.. వరుస ఎన్నికలతో రియల్ మార్కెట్‌లో స్తబ్దత!

హైదరాబాద్,: రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి, ఆగస్టు 1 నుంచి అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై రియల్‌ఎస్టేట్‌రంగం ప్రముఖులు, మార్కెట్ నిపుణులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవాలని భావించడం సమంజసమే అయినా, ప్రస్తుతం రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం పరిస్థితిని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని హితవు చెప్తున్నారు. చార్జీలు పెంచే ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నది. అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు సమావేశం నిర్వహించి, భూముల మార్కెట్ విలువల సవరణపై చర్చించనున్నారు. తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, సెజ్‌లు, ఇతర వాణిజ్య కార్యకలాపాలు ఎక్కువగా ఉండి, భూముల ధరలు క్రమంగా పెరుగుతున్న, తగ్గుతున్న గ్రామాలను గుర్తిస్తారు. జాతీయ, రాష్ట్ర రహదారుల కు సమీపంలో ఉన్న గ్రామాలను ప్రత్యేకంగా పరిగణిస్తారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయేతర భూముల బహిరంగ ధరలను లెకలోకి తీసుకుని మారెట్ విలువను సవరిస్తారు. వ్యవసాయ భూములకు సంబంధించి రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుంచి వివరాలు సేకరించి ధరలను సవరిస్తారు. పట్టణ ప్రాంతాల్లో.. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కాలనీలు, వసతులు, అంతర్గత సదుపాయాలు, మౌలిక వసతులు వంటివి పరిగణనలోకి తీసుకొని ప్రాంతాలవారీగా విలువలను నిర్ణయిస్తారు. మారెట్ విలువల సవరణను ఈ నెల 23 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత అభ్యంతరాలు ఏమైనా ఉంటే 25వ తేదీ వరకు సమీక్షిస్తారు. ఆ తర్వాత కమిటీ ఆమోదం కోసం పంపుతారు. ఈ నెల 29న కమిటీ ఆమోదం తెలిపిన తర్వాత.. సవరించిన విలువలను జూలై 1న వెబ్‌సైట్‌లో ప్రచురిస్తారు. జూలై 20 వరకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. వాటి ఆధారంగా ధరల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే చేసి.. జూలై 31న వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. ఆ మరుసటి రోజు నుంచి.. అంటే ఆగస్టు 1 నుంచి సవరించిన ధరలు అమల్లోకి రానున్నాయి. స్టాంపు డ్యూటీ పెంచుతారా? లేదా? అనేదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. ప్రస్తుతం మార్కెట్ విలువలో స్టాంపు డ్యూటీ 5.5 శాతంగా ఉన్నది. దీనికి ట్రాన్స్‌ఫర్ డ్యూటీ 0.5%,



రిజిస్ట్రేషన్ చార్జీలు 1.5% కలిపి రిజిస్ట్రేషన్ ఫీజు మార్కెట్ విలువలో 7.5 శాతంగా ఉన్నది.


### కొంతకాలం ఆగితే నయం

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రియల్‌ఎస్టేట్ రంగంపై ప్రభావం పడే అవకాశం ఉన్నదని వ్యాపారులు, మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో భూముల విలువ బాగా పెరిగినప్పుడో, క్రయవిక్రయాలు జోరుమీద ఉన్నప్పుడో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ప్రభావం కనిపించదని చెప్తున్నారు. కానీ, రాష్ట్రంలో గత ఏడాది సెప్టెంబర్ నుంచి వరుసగా ఎన్నికలు, కొత్త ప్రభుత్వాలు, ఎన్నికల కోడ్ వంటి పరిణామాలు, ఇతర కారణాలతో రియల్‌ఎస్టేట్ రంగం స్తబ్దుగా ఉన్నదని అంటున్నారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి రెండు నెలల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య సగటున 23% తగ్గుదల నమోదైందని ఉదహరిస్తున్నారు. గత మూడు నెలల్లో గమనించినా 20% తగ్గుదల ఉన్నదని వివరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెంపు సరైన నిర్ణయం స్పష్టం చేస్తున్నారు. సాధారణంగా పిల్లల పై చదువుల కోసం ఆస్తుల విక్రయం, పిల్లల చదువులపై పెట్టుబడి పూర్తయితే కొత్త ఆస్తుల కొనుగోలు, సెలవుల నేపథ్యంలో కుటుంబాలకు ఎక్కువగా తీరిక సమయం దొరకడం తదితర కారణాల వల్ల మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో లావాదేవీలు అత్యధికంగా ఉంటాయని చెప్తున్నారు. ఇలాంటి సమయంలో తిరోగమనం నమోదవడం మంచి సంకేతం కాదని హితవు చెప్తున్నారు. కాబట్టి మార్కెట్‌కు జోష్ వచ్చేలా చేసి, ఆ తర్వాత ధరలు సవరించాలని సూచిస్తున్నారు. లేదంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### ఆదాయ లక్ష్యం.. 21 వేల కోట్లు?

మార్కెట్ ధరలను కనిష్ఠంగా 20%, గరిష్ఠంగా 40% వరకు సవరించే అవకాశం ఉన్నది తెలుస్తున్నది. ఈ నెల 18వ తేదీ నుంచి ఆర్థిక మంత్రి వివిధ విభాగాల అధిపతులతో బడ్జెట్ సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పెంచబోయే ధరలకు అనుగుణంగానే అంచనాలు రూపొందించాలని ఆదేశాలు జారీ అయినట్టు తెలిసింది. గత ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూ.18,500 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఈసారి మార్కెట్ ధరల సవరణ నేపథ్యంలో ఆదాయ లక్ష్యం రూ.21 వేల కోట్ల వరకు ఉండొచ్చని చెప్తున్నారు. నిరుడు రూ.14,295 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది కనీసం రూ.19-20 వేల కోట్ల వరకు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం.

## కొత్త చీఫ్ ఎంపికపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలు అవుతోంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సైతం 8 సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ మెరుగైన ప్రదర్శన ఇచ్చిది. అయితే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త చీఫ్‌ను నియమించాల్సిన సమయం వచ్చింది. కొత్త చీఫ్‌తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్స్, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ల మార్పుపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. ఈ నెలాఖరులోగా కొత్త చీఫ్‌పై ఏఐసీసీ ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 27న తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త చీఫ్ ఎంపికపై కాంగెస్ పార్టీ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. పీసీసీ చీఫ్‌తో పాటు, వర్కింగ్ ప్రెసిండెంట్స్‌కు సీనియర్, కీలక నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. పీసీసీ చీఫ్ పోటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, మహేష్‌కుమార్ గౌడ్, మధుయాష్కిలు ఉన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పీసీసీ చీఫ్ ఆశావహుల్లో ఉన్నారు. మరోవైపు.. పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ పదవులను కోసం సైతం పలువురి మధ్య పోటీ నెలకొంది. వాటిని కాంగ్రెస్ నేతలు రవళి రెడ్డి, కమల్ ఆశిస్తున్నట్లు సమాచారం.

## జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకున్న బీజేపీ అగ్రనాయకత్వం.. త్వరలో జరగనున్న ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాలకు ఎన్నికల ఇంచార్జులు, సహ ఇంచార్జులుగా కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బాధ్యతలు అప్పగించింది. జమ్మూ కశ్మీర్ ఇన్‌చార్జీగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియమించింది. కిషన్ రెడ్డితో పాటు మహారాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ , కో-ఇన్ చార్జ్‌గా అశ్వని వైష్ణవ్, హర్యానా ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కో ఇన్‌చార్జ్‌గా విప్లవ కుమార్ దేవ్‌లను నియమించిన కేంద్రం జార?ండ్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , కో ఇన్‌చార్జ్‌గా అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మలను కేంద్రం ఖరారు చేసింది.

## పశ్చిమ బెంగాల్ రైలు ప్రమాదం పై
## రాహుల్ గాంధీ రియాక్షన్ ఇదే..!




పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో కాంచనజంగ ఎక్స్ ప్రెస్, గూడ్స్ రైలు ఢీకొన్న ప్రమాద ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. కంచనిజం రైలు ప్రమాదంలో ప్రయాణికులు చనిపోవడం చాలా బాధించింది. తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు వెంటనే కోలుకోవాలని కాంక్షించారు. ప్రభుత్వం వెంటనే వారికి ప్రకటించిన మొత్తం ఎక్స్ గ్రేషియాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రమాద స్థలంలో రెస్క్యూ, సహాయ చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లలో రైల్వే ప్రమాదాలు పెరడగం మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. దీని ఫలితంగా ప్రయాణికుల ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతోందన్నారు. ఈ ప్రమాదమే ఇందుకు నిదర్శనమన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా.. తాము నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మోదీ ప్రభుత్వమే ఈ ప్రమాదాలకు కారణమని ఆరోపించారు.

## పార్టీ మార్పుపై హరీశ్రావు కీలక వ్యాఖ్యలు..!



హైదరాబాద్: తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం తెలంగాణలో భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. బ్రేకింగ్స్, వ్యూస్ కోసం సోషల్ మీడియా వేదికగా కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పలురకాలుగా తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఫైర్ అయ్యారు. తాను కాంగ్రెస్లోకి వెళ్తున్నానని కొందరు రాస్తే, మరికొందరు బీజేపీలోకి చేరుతున్నట్లు, ఇంకొందరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాబోతున్నట్లు తమకు తోచిన విధంగా రాస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వాటి కారణంగా నేత క్రెడిబిలిటీ దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై తన విషయంలో ఇలా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. తన క్రెడిబిలిటిని, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా వెళ్లడం జరుగుతుందని హెచ్చరించారు. ఏదైనా ఉంటే తనతో మాట్లాడి నిజానిజాలు తెలుసుకున్న తర్వాత రాయాలని తెలిపారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ..

**ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తాం- నిరుద్యోగులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ**




నల్గొండ కలెక్టరేట్ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక అని అన్నారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా అందరూ అన్నదమ్ములలాగా కలిసి మెలిసి ఉంటున్నారని అన్నారు.తాము పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని,ముస్లిం జనాభా పెరుగుతున్న దృష్ట్యా ఈద్గాను అభివృద్ధిచేస్తామన్నారు.ముస్లింలకు విద్యారంగంలో, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో చదువుకున్న ముస్లిం యువతీ, యువకులకు అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో అందరూ బాగుండాలని అల్లాను ప్రార్థిస్తున్నాని తెలిపారు. అనంతరం మంత్రి నల్గొండ పట్టణంలోని 22 వ వార్డు కౌన్సిలర్ మసద్ నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉన్నారు. మంత్రితోపాటు , జిల్లా ఎస్పీ చందనా దీప్తి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఏఎస్పి రాములు నాయక్, నల్గొండ ఆర్డీవో రవి, నల్గొండ ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# ఒకటో తేదీన జీతాలిచ్చారా.. ఆశా వర్కర్ల ధర్నా ఎందుకు



తెలంగాణభవన్: తెలంగాణలో ఉద్యోగ నియామకాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీశ్ రావు. నిరుద్యోగుల డిమాండ్లు నెరవేర్చకపోతే త్వరలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాగా, తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ గ్రూప్స్ ఉద్యోగాలు పెంచాలని అడిగింది. మరి ఇప్పుడు ఎందుకు పోస్టులు పెంచడం లేదు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క చెప్పిన మాటలు ఏమయ్యాయి. ఉద్యోగాల విషయంలో నిరుద్యోగులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. నిరుద్యోగులకు అన్యాయం చేయకండి. ప్రభుత్వం భేషజాలకు పోకుండా వారికి న్యాయం చేయాలి. గ్రూప్1, గ్రూప్-2 నిరుద్యోగ యువత మమ్మల్ని కలిశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు వారిని రెచ్చగొట్టి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రజాభవన్ వద్దకు వెళ్ళి చిన్నారెడ్డి కాళ్ళు పట్టుకున్నా కనికరించటం లేదని ఆవేదన చెందుతున్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేయకండి, ప్రభుత్వం భేషజాలకు పోకుండా వారికి న్యాయం చేయాలి. గ్రూప్స్ పరీక్షల్లో 1:50 ఇస్తామంటే 1:100 ఉద్యోగాలు బడుగు బలహీనవర్గాలకు ఇవ్వాలని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తాము ఇస్తామని భట్టి చెప్పారు. కానీ, ఇప్పుడు ఇవ్వటం లేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని అన్నారు. ఆరు నెలలు అయిన జాబ్ క్యాలెండర్ ఎందుకు ఇవ్వటం లేదు. మీ మాటలు గడప దాటడం లేదు. రాష్ట్రంలో మెగా డీఎస్సీతో 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని అన్నారు. కానీ, 11వేలకే పరిమితం ఎందుకు చేస్తున్నారు.

### నో పెన్షన్లు..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయ్యింది. ఇప్పటికీ ఇంకా పెన్షన్లు ఇవ్వలేదు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నెల నెలా పెన్షన్ వచ్చింది. కానీ, ఇప్పుడు ఆ పాత పెన్షన్లు కూడా ఇప్పటికీ ఇవ్వలేదు. ఇందిరమ్మ రాజ్యం రాగానే నాలుగు వేలు ఇస్తామని అన్నారు. నాలుగు వేలు కాదు కదా, ఉన్న రెండు వేల పెన్షన్లు కూడా ఇవ్వటం లేదు. అభాగ్యులకు ఇచ్చే పెన్షన్ కూడా ప్రభుత్వానికి భారం అవుతుందా?. ఓట్ల కోసం జనవరి నుంచి రావాల్సిన పెన్షన్లు ఆపారు. ఏప్రిల్, మే నెల పెన్షన్లు కచ్చితంగా ఇవ్వాలి. ఇంటికి రెండు పెన్షన్లు ఎక్కడ?. అవ్వాతాతలకు ఇద్దరికీ ఇస్తామన్నారు ఏమైంది?.

### ఒకటో తేదీన జీతాల్లేవ్..

ఆశా వర్కర్లు వైద్య విధాన పరిషత్‌ను ముట్టడించారు. వారికి ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని అడుగుతున్నారు. కానీ, ప్రభుత్వం అందరికీ ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నామని చెప్తున్నారు. ఒకటో తారీఖు ఇస్తే వాళ్ళు ఎందుకు ధర్నా చేస్తారు. వారి జీతాలు వెంటనే చెల్లించాలి. గ్రామ పంచాయతీ వర్కర్లకు కూడా జీతాలు ఇవ్వటం లేదు. నిన్న మొన్న కొన్ని వార్తలు చూసాను, ఐదు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదని చెప్తున్నారు. గ్రామ పంచాయతీలు నడపటం ఇబ్బందిగా ఉన్నది. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప పని చేత కాదా సఫాయి కార్మికులు, ట్రాక్టర్లు నడవక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వానికి మానవత్వం లోపించింది. 65 లక్షల చెక్కులు ప్రింట్ అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆపారు. కేసీఆర్ ఫోటో చెక్కుల మీద ఉందని ఇవ్వటం లేదు అంటూ ఘాటు విమర్శలు చేశారు.

### నీట్‌పై కీలక వ్యాఖ్యలు..

అలాగే, నీట్ పరీక్షపై నీలి నీడలు కమ్ముకున్నాయి. కేంద్రంలో బీజేపీ తీరుతో విద్యా విధానం కుంటుపడుతుంది. 24 లక్షల మంది వైద్య విద్యార్థులు ఆగమయ్యే పరిస్థితి ఉంది. పేపర్ లీకేజీ, గ్రేస్ మార్కులు కలపటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 67 మందికి మొదటి ర్యాంక్ వచ్చింది. పరీక్ష రాసిన ఆరు మంది విద్యార్థులకు 720 మార్కులు వచ్చాయి. కేంద్ర మంత్రులు, ప్రధాన మంత్రి దీనిపై అస్సలు మాట్లాడటం లేదు. 1563 మంది విద్యార్థులకు ఏ విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. వారి పేర్లు, నంబర్లు ఎందుకు తెలపడం లేదు. పేపర్ లీకేజీ జరిగింది అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి. ఎన్నికల ఫలితాల కంటే ముందే ఈ ఫలితాలు రావటం అంటే ఏంటో అర్థం చేసుకోవచ్చు. పేపర్ లీకేజీపైన ఈడీ, సీబీఐ విచారణ ఎందుకు జరపటం లేదు' అని ప్రశ్నించారు.

# హ్యాక్ చేయొచ్చు..!

- ఎన్నికల్లో ఈవీఎంలను ఉపయోగించొద్దు
- స్పేస్ ఎక్స్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సలహా
- ఇండియాలో ఈవీఎంలు సురక్షితమే
- కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టీకరణ
- ఈవీఎంలు బ్లాక్‌బాక్సుల్లాంటివే: రాహుల్ గాంధీ
- ఎన్నికలను బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలి: అఖిలేష్




న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం) పనితీరు, పారదర్శకతపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈవీఎంలలో నమోదైన ఫలితాలను సులభంగా తారుమారు చేయొచ్చని, ఎన్నికల్లో వీటిని ఉపయోగించకపోవడమే మంచిదని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. స్పేస్ ఎక్స్, టెస్లా కంపెనీల యజమాని, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం ఈవీఎంలపై స్పందించారు. ఈ మేరకు తాజాగా 'ఎక్స్'లో తన అభిప్రాయం వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో వినియోగిస్తున్న ఈవీఎంల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యంత్రాలను హ్యాక్ చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. మస్క్ అభిప్రాయాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మాజీ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఖండించారు. భారత్‌లో ఉపయోగిస్తున్న ఈవీంఎలు పూర్తిగా సురక్షితమేనని తేల్చిచెప్పారు. దీనిపై మస్క్ ఘాటుగా స్పందించారు. ఏదైనా హ్యాక్ చేయొచ్చని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌లు కూడా ఆదివారం స్పందించారు. ఈవీఎంలు ఎవరూ తనిఖీ చేయలేని బ్లాక్‌బాక్సుల్లాంటివేనని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. 'ఎక్స్'లో ఎలాన్ మస్క్ చేసిన పోస్టును తన 'ఎక్స్' ఖాతాల్లో రాహుల్ షేర్ చేశారు. ఈవీఎంల విశ్వసనీయతను అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు.

రిస్క్ చిన్నదైనా పరిణామం పెద్దదే

మనుషులు లేదా కృత్రిమ మేధ(ఏఐ)తో ఈవీఎంలను హ్యాక్ చేసేందుకు ఆస్కారం ఉంది. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను వాడొద్దు. ఎన్నికల నుంచి ఈ యంత్రాలను దూరంగా ఉంచాలి. ఈవీఎంలను హ్యాక్ చేసే రిస్క్ తక్కువగా ఉన్నప్పటికీ అది ముమ్మాటికీ హ్యాకింగే అవుతుంది. రిస్క్ చిన్నదైనా అది పెద్ద పరిణామానికి దారితీస్తుంది.

ఎలాన్ మస్క్, స్పేస్ ఎక్స్, టెస్లా కంపెనీల అధినేత

ఎన్నికల ప్రక్రియపై అనుమానాలున్నాయి

భారత్‌లో ఉపయోగిస్తున్న ఈవీఎంలు బ్లాక్‌బాక్సుల్లాంటివే. వాటిని తనిఖీ చేయడానికి ఎవరినీ అనుమతించరు. మన దేశంలో అమల్లో ఉన్న ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవస్థల్లో జవాబుదారీతనం, పారదర్శకత లోపించినప్పుడు ప్రజాస్వామ్యం ఓ బూటకంగానే మిగిలిపోతుంది

'ఎక్స్'లో రాహుల్ గాంధీ

ఈవీఎంలు పూర్తి సురక్షితం

పూర్తిగా సురక్షితమైన ఎలక్ట్రానిక్ పరికరాలను, డిజిటల్ హార్డ్‌వేర్‌ను ఎవరూ తయారు చేయలేరన్న సాధారణ అభిప్రాయం ప్రజల్లో ఉంది. అలా అను కోవడం పొరపాటు. ఈవీఎంలపై ఎలాన్ మస్క్ వ్యక్తం చేసిన భయాందోళలు సమంజసం కాదు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను హ్యాక్ చేయడం అమెరికాతోపాటు ఇతర దేశాల్లో సాధ్యమవుతుందేమో గానీ ఇండియాలో ఎంతమాత్రం వీలుపడదు. ఇతర దేశాల్లో ఇంటర్నెట్‌తో అనుసంధానించిన ఓటింగ్ యంత్రాలను వాడుతుంటారు. ఇండియాలో అలాంటి పరిస్థితి లేదు. ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేసినప్పుడు అవకతవకలు జరిగే అవకాశం ఉండొచ్చు. ఇండియాలో ఈవీఎంలకు ఇంటర్నెట్‌తో గానీ, బ్లూటూత్‌తో గానీ, వై-ఫైతోగానీ ఎలాంటి అనుసంధానం ఉండదు. ఇవి పూర్తిగా సురక్షితమైనవి. ఫ్యాక్టరీలో పోగ్రామ్ చేసిన ఈవీఎం కంట్రోలర్లను బయట రీప్రోగ్రామింగ్ చేయడం సాధ్యం కాదు. ఇండియాలో ఉపయోగిస్తున్న ఈవీఎంలు, వాటి భద్రత గురించి ఎలాన్ మస్క్‌కు ట్యూషన్ చెప్పడానికి నేను సిద్ధమే రాజీవ్ చంద్రశేఖర్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మాజీ సహాయ మంత్రి

"ఏదైనా(ఏ ఎలక్ట్రానిక్ పరికరమైనా) హ్యాక్ చేయొచ్చు"

రాజీవ్ చంద్రశేఖర్ వ్యాఖ్యలపై ఎలాన్ మస్క్ ప్రతిస్పందన

ఈవీఎంలకు స్వస్తి పలకాలి

టెక్నాలజీ అనేది సమస్యలను పరిష్కరించేలా ఉండాలి. అదే టెక్నాలజీ ఒక సమస్యగా మారినప్పుడు దాన్ని పక్కనపెట్టమే మంచిది. ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని నిపుణులు ఇప్పటికే నిరూపించారు. ప్రపంచవ్యాప్తంగా ఈవీఎంలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నా యి. ఓటింగ్ యంత్రాలను హ్యాక్ చేస్తున్నట్లు సందేహాలున్నాయి. ఈవీఎం ట్యాంపరింగ్‌పై ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ నిపుణులు సైతం బహిరంగంగా ప్రకటనలు చేశారు. అలాంటప్పుడు మన దేశంలో ఈవీఎంలను బలవంతంగా ఉపయోగించాల్సిన అవసరం ఏమిటి? దీనిపై అధికార బీజేపీ సమాధానం ఇవ్వాలి. ఈవీఎంలకు స్వస్తి పలకాలి. భవిష్యత్తులో జరిగే ఎన్నికలను బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలి.

'ఎక్స్'లో అఖిలేష్ యాదవ్

దమ్ముంటే హ్యాక్ చేసి చూపించండి

ఎలాన్ మస్క్ గానీ, ఇంకెవరైనా గానీ ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని చెబుతున్న వ్యక్తులు భారత ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలి. అక్కడ ఈవీఎంను తీసుకొని హ్యాక్ చేసి చూపించాలి. ఇదే మా చాలెంజ్. భారతదేశ ప్రజాస్వామ్యం గురించి రాహుల్ గాంధీ ఎందుకు ఎలాన్ మస్క్‌కు ఫిర్యాదు చేస్తున్నారు? మస్క్ ఏం చేయగలరు? ప్రపంచం ముందు కన్నీళ్లు పెట్టుకోవడం, భారతదేశ ప్రతిష్టను దిగజార్చడం కాంగ్రెస్ డీఎన్ఏలో ఒక భాగమా? వారసత్వ రాజకీయాలను ప్రజలు వరుసగా మూడోసారి తిరస్కరించారు. అయినా ఆ విషయం కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదు?

# వామపక్షాలకు నూతనోత్తేజం!



పార్లమెంటు ఎన్నికలలో సీపీఐ (ఎమ్ఎల్) లిబరేషన్ గ్రాండ్ రీ ఎంట్రీ ఇచ్చింది. రెండు సీట్లు గెలుపొంది వామపక్ష శ్రేణులకు నూతనోత్తేజాన్ని కలిగించింది. బిహార్‌లోని అరా, కరాకట్ లోక్‌సభ స్థానాల నుండి లిబరేషన్ అభ్యర్థులు సుధామ ప్రసాద్, రాజారామ్ సింగ్‌లు విజయ బావుటా ఎగురవేశారు. భారత గడ్డపై ఫాసిస్టు శక్తుల పెరుగుదల అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన నేపథ్యంలో ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చేందుకు లిబరేషన్ తన వంతు కృషి చేస్తూ 'ఇండియా' కూటమిలో భాగస్వామిగా మారింది. అరా, కరాకట్, నలందా, కొడర్మ సీట్లలో బరిలో నిలిచింది. నలందా నియోజకవర్గంలో గట్టి పోటీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే సందీప్ సౌరభ్ రెండో స్థానంలో నిలిచారు. జార?ండ్‌లో కొడెర్మలో వినోద్ సింగ్ (బాగోదర్ ఎమ్మెల్యే) రెండో స్థానంలో నిలిచారు. బిహార్‌లో అజియాన్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరుగగా దానిని లిబరేషన్ నిలబెట్టుకుంది. ఇక్కడ శివ్ ప్రకాష్ రంజన్ విజయం సాధించారు. మొదట సాయుధ మార్గాన్ని అనుసరించిన లిబరేషన్ పార్టీ కాలక్రమంలో తన పంథాను మార్చుకుంది. ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్ (ఐపీఎఫ్)ను ఏర్పాటు చేసి 1985 ఎన్నికల్లో తొలిసారిగా ఎన్నికల్లో పాల్గొంది. 1989 పార్లమెంటు, 1990 అసెంబ్లీ ఎన్నికలలో బరిలో నిలిచి ఆశ్చర్యకరమైన ఫలితాలు సాధించింది. 1989లో తొలిసారిగా రామేశ్వర ప్రసాద్‌ను అరా నియోజకవర్గం నుంచి పార్లమెంటుకి పంపింది. ఆ తర్వాత జయంతా రోంగ్పి అస్సాంలోని కర్బీ అంగ్లాంగ్ నుంచి పలుమార్లు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ ఇద్దరు ఎంపీలను బిహార్ నుంచి పార్లమెంట్‌కు పంపింది. 1995 అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి సీపీఐ (ఎమ్ఎల్) లిబరేషన్ పేరుతో పోటీ చేస్తోంది. 2010 ఎన్నికల్లో తప్ప మినహా ఆ పార్టీ ప్రతినిధులు మిగిలిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తమ గళాన్ని వినిపిస్తూనే ఉన్నారు. గతంలో ఒంటరిగా పోటీ చేసి పదకొండు మంది సభ్యులను అసెంబ్లీకి పంపిన చరిత్ర లిబరేషన్‌కు ఉంది. జైలులో ఉండి శాసన సభకు గెలిచిన చరిత్రా ఉంది. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లిబరేషన్ అపూర్వ విజయాల్ని సొంతం చేసుకుంది. 19 స్థానాల్లో పోటీ చేసి 12 చోట్ల గెలిచింది. ఒక మహిళా ఎమ్మెల్సీ శాసన మండలిలో ప్రాతినిధ్యం కలిగి ఉంది. సీట్ల సంఖ్యలో తరుగుదల, పెరుగుదల ఉన్నప్పటికీ నికరమైన, స్థిరమైన ఓటు బ్యాంకు, బలమైన ప్రజా పునాది కలిగి ఉండటం విశేషం. జార?ండ్ రాష్ట్రంలోనూ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం సుదీర్ఘ కాలంగా ఉంది. గతంలో అస్సాం, పంజాబ్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారు. 25 రాష్ట్రాలలో పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం కలిగి ఉంది. 'రణవీర్ సేన' లాంటి ప్రైవేటు సైన్యాలను ఎదుర్కొన్న వీరోచిత చరిత్ర లిబరేషన్‌ది. అణచివేతలపైనా, సామాజిక న్యాయం కోసం దశాబ్దాల తరబడి పోరాటాలు కొనసాగిస్తూ వస్తోంది.

విద్య, వైద్యం, భూమిలేని పేదల కోసం, రైతుల హక్కుల కోసం, ప్రాజెక్టుల కోసం ఉద్యమాలు నడిపింది. నిరంతరం పేదల కోసం పోరాడిన సుధామ ప్రసాద్, రాజారామ్ సింగ్‌లు పేదల హక్కుల్ని కాపాడడం కోసం పార్లమెంట్‌లో తమ గళాన్ని బలంగా వినిపించబోతున్నారు.